
కీర్తనలు

# ఆనంద మంగళం - మధుర భక్తి గీతములు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ఆనంద మంగళమ్

[మధుర భక్తి గీతములు]



రచన:

ఏ. దుర్గారావు, యం.ఓ.యల్,

# సమర్పణము:

మహాకవి

కీ. శే. శ్రీ దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రిగారు

రచించిన

"మ్రోయింపవోయ్! మురళి మ్రోయింపవోయ్!"

మధుర భక్తి గీతమునకు

పుష్పాంజలులతో.

# వినయ వాక్యము

ఒక వత్సరము క్రిందట "విజయ మంగళ" మను పేర నొక గేయసంపుటిని ప్రచురించితిని. ప్రస్తుతము 'ఆనందమంగళ' మనుపేర గేయసంపుటిని ప్రచురించుచున్నాను. ఇందలి గేయములు కృష్ణభక్తితోఁ గూర్పబడినవి.

నవవిధ భక్తి మార్గములలో సుందరమైనది మధుర భక్తిమార్గము. పరమాత్మను బతిగను, జీవుని సతిగను భావించి, భగవంతుని వేడుకొనుట మధురభక్తి సాంప్రదాయము. మీరాబాయి మున్నగువారెందరో మహానుభావులు నీ మార్గము ననుసరించి ధన్యులైరి.

ఈ గేయములయందలి భావములు రచయిత స్వీయానుభవములుగా భావింపరాదు. కేవలము రచయితకు గలిగిన మధుర భావములు మాత్రమే.

ఈ విధమైన నా యత్నము రసజ్ఞులకు నేమాత్రము రసానందము గలిగించినను నా యత్నము ధన్యమైనదిగా భావించుకొందును.

— రచయిత.

# ఈ వసంతము నందు

ఈ వసంతమునందు ఈ సుప్రభాతమున
పూఁదోఁట కొచ్చితిని పూజకై కృష్ణా!
పూఁదోఁట కొచ్చితిని పూజకై కృష్ణా!

కొమ్మచాటున జేరి కోకిలగ నేమారి
కుహుకుహూధ్వనులతోఁ గోరి పిలుచుచునుంటి
నాపూజ లందవా! నన్ను కరుణించవా!

ఈ వసంతమునందు ఈ సుప్రభాతమున
పూఁదోఁట కొచ్చితిని పూజకై కృష్ణా!

చిగురునై పూవునై చిత్రముగ వనమంత
రెమ్మ రెమ్మను జేరి బొమ్మగా నిలుచుంటి
నా భక్తి మెచ్చవా! నన్ను వరియించవా!

ఈ వసంతమునందు ఈ సుప్రభాతమున
పూఁదోఁట కొచ్చితిని పూజకై కృష్ణా!

చరణధూళిని నేను శిరమునను ధరియింప
వనభూమినై ధరణి వ్రాలియుంటిని స్వామి!
నీ స్పర్శ లందుదునే! నే ధన్య నౌదునా!

ఈ వసంతమునందు ఈ సుప్రభాతమున
పూఁదోఁట కొచ్చితిని పూజకై కృష్ణా!
పూఁదోఁట కొచ్చితిని పూజకై కృష్ణా!

# నావంక జూడకోయ్ !

నావంక జూడకోయ్! నవమోహనాంగా!
నీ ప్రేమ భరియింప నేనెంత దానరా!
నీ ప్రేమ భరియింప నేనెంతదానరా!

అఖిల విశ్వమునంత ఆవరించిన స్వామి
అణువునౌ నామీద అంత దయ యేలరా!

నావంక జూడకోయ్ నవమోహనాంగా!
నీ ప్రేమ భరియింప నేనెంతదానరా!

నీ వేణు స్వనములకు నే దాళజాలనుర
జలధి తరంగలవలెను జలియించు నాదు మది

నావంక జూడకోయ్ నవమోహనాంగా!
నీ ప్రేమ భరియింప నేనెంత దానరా!

మాటి మొగమును జూపి మురిపింప బోకురా
మోహ వారిధినుండి మునిగి రాలేనురా!

నావంక జూడకోయ్! నవమోహనాంగా!
నీ ప్రేమ భరియింప నేనెంతదానరా!

నాట్యమాడకు నెదుట నాస్మృతిని గోల్పోదు
కనుచాలు మెఱుగుండి కథగాన నిలు స్వామి!

నావంక జూడకోయ్ నవమోహనాంగా!
నీ ప్రేమ భరియింప నేనెంతదానరా!

# ఈ రాత్రి సఖి యింత

ఈరాత్రి సఖి! యింత నెటుల దెలవాఱునో
రాడాయె నాస్వామి రాతి గుండెలవాడు!

దీపమెలిగించి నే దిశలఁ జూచుచునుంటి
కనుఱెప్ప లార్పకను గనుచుంటి స్వామికై
నాయాశ లిటు ద్రుంపదగునా? - స్వామికీ
నను రవలు బెట్టు టిది తగునా?

ఈరాత్రి సఖి యింత నెటుల దెలవాఱునో
రాడాయె నాస్వామి రాతి గుండెలవాడు!

చందురునిజూచి నే కందిపోతిని సఖియ!
తెలిమజోత్స్నల జూచి తాపమాయెను మనను
నను విరహమున ముంపదగునా - స్వామికీ
నను వ్యథల పాల్సేయదగునా ?

ఈరాత్రి సఖి! యింత నెటుల దెలవాఱునో
రాడాయె నాస్వామి రాతిగుండెలవాడు!

క్షణమొక్కయుగముగా గడచుచుండెను సఖియా!
విరహజ్వాలలను నేను విప్పి జెప్పగలేను
ఈరాత్రి గడచునో లేదో? - స్వామినీ
ఏరీతినైన గొనితేవే!

ఈరాత్రి సఖి! యింత నెటుల దెలవాఱునో
రాడాయె నాస్వామి రాతిగుండెలవాడు!

# రాధను సఖియనురా!

రాధను సఖియనురా! గోపాల! నే
రాధను చెలియనురా!
'నా విరహో' యని రాధ విరహమును
సరసరీతి తెలిపిన దానను రా! ...రాధను

బృందావనమున పూపొదరింటిని
సుందరముగ నే నీ దరిజేర
'విలపతి' 'వాసతి' 'నిషీదతి' యనుచును
విరహిణి రాధను నేలుకొమ్మనిన ...రాధను

ప్రతినిమిషము నిను దలచుచున్నదని
ప్రతిరూపము నిను వ్రాయుచున్నదని
నీవు లేనిదే నిలిచి బ్రదుకదని
నిన్ను జాలిగొనుమని ప్రార్థించిన ...రాధను

రాధా మాధవులను జత గూర్చితి
రద్దిలేక మిము నైక్యము జేసితి
రాధ లేదిపుడు నేనుగలను ప్రభు!
రయమున రమ్మిక తాళజాలనుర! ...రాధను

రాధ విరహమే నాలో విరిసెను
రాత్రి బవళు లిటు దలచుచుంటిని
జన్మ జన్మ లిటు దొరలుచున్న విర
జాలిగొనుము నను దయతో గాపుము ...రాధను

# అద్దంలో నా సొగసు

అద్దంలో నా సొగసు అతివ! జూడగరావె!
ఇద్దఱికిఁ జూపులను నెపుడు గలిపెదోగాని!
అద్దంలో నా సొగసు అతివ! జూడగరావె!

బొట్టుగాటుక దిద్ది పొలుపు వాల్జడతోడ
క్రొత్త వలువలు దాల్చి క్రొత్తనై యుంటినే
స్వామి రాడాయెగదె! సరస మెఱుఁగనివాడు!

అద్దంలో నా సొగసు అతివ జూడగరావె
ఇద్దఱికిఁ జూపులను నెపుడు గలిపెదోగాని!

నను జేర రమ్మనవె నాతి! కోపముమాని
నినుఁ దలచి యంజలితో నిలిచెనని తెలుపవే
నిండు యావనమంత నీళ్ళపాలాయె నను!

అద్దంలో నా సొగసు అతివ! జూడగరావె
ఇద్దఱికిఁ జూపులను నెపుడు గనిపెదోగాని!

ఇద్దఱిని దగ్గఱగ నేకమగునటు జేసి
హద్దుగా నామాట యలరి వినునటు జేసి
ముద్దుగా పుణ్యమును మూట గైకొనవే!

అద్దంలో నా సొగసు అతివ! జూడగ రావె
ఇద్దఱికి జూపులను నెపుడు గలిపెదోగాని
అద్దంలో నా సొగసు అతివజూడగరావె!

# ఎందుకొచ్చిన గోల?

ఎందుకొచ్చిన గోల! ఎందుకీ రవరవలు!
అందుకొని నా హృదిని యద్దుకొను స్వామీ

నిండు చందురుతోడ నేడు నీవొత్తువని
వంతమాడితి తీపి వలపు బలికితినీ
తెలిచారికలు దోచె దెలియరా వికనైన
సఖియు రోహిణిగూడి చందురుడు నవ్వెగద

ఎందుకొచ్చిన గోల! ఎందుకీ రవరవలు!
అందుకొని నా హృదిని యద్దుకొను స్వామీ

కోకిలతో రాగమున కోరికను నే దెలిపి
స్వామి నేడొచ్చునని సరసమాడితిగా
రావుగద! యందు కిటు రాగమున కొమ్మపై
'రాడేమి ప్రభు!'యంచు రట్టుజేసెను కోకి!

ఎందుకొచ్చిన గోల! ఎందుకీ రవరవలు!
అందుకొని నా హృదిని యద్దుకొను స్వామీ

మలయపవనుడు నవ్వె మాలతిలత నవ్వె
గున్నమామిడి నవ్వె గుసగుసలు పొందాయె
రావేల ననుగూడ! రద్దిజేయుట దగున!
నా పతివిగావ! మఱి నను నిందజేయ కిటు

ఎందుకొచ్చిన గోల! ఎందుకీ రవరవలు!
అందుకొని నా హృదిని యద్దుకొను స్వామీ

# ఇందుకని గాదె సఖి?

ఇందుకని గాదె సఖి యిటుల దెలుపుచు నుంటి
అందుకని నీ వలసి యటులో యిటులో దెలుపు
ఇందుకనిగాదె సఖి యిటుల దెలుపుచునుంటి

వెన్నెలను పూపొదను సన్నగా వత్తునని
తెల్లనీ సొగసుతో చెలియ నే బోతినే
చిన్న బోయితిగాని చెలువాడ గనరాదు

ఇందుకని గాదె సఖి యిటుల దెలుపుచునుంటి
అందుకని నీ వలసి యటులో యిటులో దెలుపు

మలిసంజ వెలుగు లటు మాటు మణిగిన బిదప
మాలతీలత వెనుక మఱిగియుండెద ననెను
ముద్దుమాట లటుంపు మోమైన జూపడే

ఇందుకని గాదె సఖి యిటుల దెలుపుచునుంటి
అందుకని నీ వలసి యటులో యిటులో దెలుపు

కబురంపనేల! యిటు కథ ద్రుంపనేలనే!
నా ప్రేమ నచ్చునో! నచ్చదో! యది యలసి
నాస్వామి మదిలోతు నాకు దెలుపుము చెలియ

ఇందుకని గాదె సఖి యిటుల దెలుపుచునంటి
అందుకని నీవలసి యటులో యిటులో దెలుపు
ఇందుకని గాదె సఖి యిటుల దెలుపుచునుంటి

# విశ్వమోహనమైన

విశ్వమోహనమైన వేణువుర నీ కీర్తి
వేణువే లేకున్న వెలవెలా బోవటర!
విశ్వమోహనమైన వేణువుర నీకీర్తి

చక్రాయుధము నీకు విక్రమము దెచ్చెనా?
పాంచజన్యము నీకు పరగ యశ మిచ్చెనా?
మురళిపాటను బాడి మురిపించితివి జగము

విశ్వమోహనమైన వేణువుర నీ కీర్తి
వేణువే లేకున్న వెలావెలా బోవటర!

గోపకాంతలు జేరి కోరి నిను వరియింప!
ఆలమందలు నలరి యమృతములు గురియింప!
భక్తులంతా నిన్ను బరగ గొల్చుట యనగ!

విశ్వమోహనమైన వేణువుర నీ కీర్తి
వేణువే లేకున్న వెలవెలా బోవటర!

ఏతీపి చలువనో! ఏముందో మురళిలో!
అఖిల లోకము మునుగు ఆనందతరగలను
నేనైతి దాసిగా నీమురళి మధురతకు

విశ్వమోహనమైన వేణువుర నీకీర్తి
వేణువే లేకున్న వెలవెలాబోవటర!
విశ్వమోహనమైన వేణువుర నీకీర్తి!

# పండినా పనసదొన

పండినా పనసదొన వరగ నాగీతి రుచి
పాలుపెరుగుల కొలుపు పరుగేల స్వామీ!
పండినా పనసదొన బరగ నాగీతి రుచి!

శుక్తి ముత్యమువంటి శుచియైన హృదయమున
అచ్చతేనియ వోలె యలరారు నాగీతి!
భక్తి వినయములతో బంధవిత్తైను స్వామి!

పండినా పనసదొన బరగ నాగీతి రుచి
పాలు పెరుగులకొలుపు పరుగేల స్వామీ!

మందార రజములను సిందూరమున గలిపి
వెన్నెలల రసముతో పిలసిల్ల ద్రవమాగను
పిల్లనగ్రోవితో బ్రీకం వ్రాసిన దిడగా!

పండినా పనసదొన బరగ నాగీతి రుచి!
పాలు పెరుగుల కొలుపు పరుగేల స్వామీ!

కోకిలల కుహూకుహూలు కొలని హంసల రవము
సామగానపు ధ్వనుల సరసమగు గీతివలె
నామనసు విరిసినా నవపుష్ప పరిమళము!

పండినా పనసదొన బరగ నాగీతి రుచి
పాలు పెరుగుల కొలుపు పరుగేల స్వామీ!
పండినా పనసదొన వరగనాగీతి రుచి!

# నా హృదయం నీకొఱకై

నాహృదయం నీకొఱకై నాట్యమాడు చుందుకో!
తెలియని మైకంలో నే దేలిపోవు చుందుకో!
ఎందుకో! ఎందుకో! ఎందుకో!

తరగని నీ యందాలను
దనివిదీర జూడాలని
మేఘునిదఱిధగధగమను మెఱుపువోలె మెఱవాలని!

నాహృదయం నీకొఱకై నాట్యమాడు చుందుకో!
తెలియని మైకంలో నే దేలిపోవుచుందుకో!
ఎందుకో! ఎందుకో! ఎందుకో!

తీయని నీమధుర మురళి
తేనియలను ద్రాగాలని
భ్రమరములా ఝుం ఝుమ్మని భావగీతి పాడాలని!

నాహృదయం నీకొఱకై నాట్యమందు చుందుకో!
తెలియని మైకంలో నే దేలిపోవు చుందుకో!
ఎందుకో! ఎందుకో! ఎందుకో!

నీలో నే జేరాలని
నాలో నీవు కలవాలని
వెలిగేజ్యోతులు రెండిటి దాలికే కాంతులవోలె!

నాహృదయం నీకొఱకై నాట్యమాడు చుందుకో!
తెలియని మైకంలో నే దేలిపోవు చుందుకో!

# నే బోదు నే బోదు

నేబోదు నేబోదు నెచ్చెలీ వినవే
ఈ పూల పడవలో నే పయన మాడు నే!
నేబోదు నేబోదు నెచ్చెలీ వినవే!

అలరి ప్రియుడంపినా అందాల పడవా
అద్దరికి నేబోదు వాలసింపను చెలియ
అతని కోరిక యేమొ యరసి చెల్లింతు నే!

నేబోదు నేబోదు నెచ్చెలీ వినవే
ఈ పూల పడవలో నే పయన మాడు నే!

ప్రీతి కౌగిలినిచ్చి ప్రియము గూర్చునో కో
మోము మోమున జేర్చి ముద్దుబెట్టునో కో
నా గీతికను వినుచు నాట్యమాడు నో కో!

నేబోదు నేబోదు నెచ్చెలీ వినవే!
ఈ పూల పడవలో నే పయన మాడు నే!

అతడేమి గోరినా యరసి యిచ్చెదనంత
నా మనసు కోరికను నాతి విను దెలిపెదను
శ్రీ చరణములపైని శీర్షమును జేర్చెదను

నేబోదు నేబోదు నెచ్చెలీ వినవే!
ఈ పూలపడవలో నే పయనమాడు నే!
నేబోదు నేబోదు నెచ్చెలీ వినవే!

# నీవు నా స్వామివి

నీవు నా స్వామివి - నేను నీదాసినీ
నేను లేకను నీవు నిలువలేవుర స్వామి!
నీవు నా స్వామివి - నేను నీ దాసినీ

నీవు సూర్యుడవుగా నేను కమలమునుగా
నీవు మేఘమునునై నే మయూరమునగనై
కలిసినపుడేగదా కింపైన సొబగులూ!

నీవు నాస్వామివీ - నేను నీదాసినీ
నేను లేకను నీవు నిలువలేవుర స్వామి!

నీవు చంద్రుడవుగా నే చకోరమునుగా
నీవు తావిగనుండి నే పూవుగా మారి
కలిసినపు డెటులుండు? కథగాద మన వలపు?

నీవు నాస్వామివీ — నేను నీ దాసినీ
నేను లేకను నీవు నిలువలేవుర స్వామి!

నేను లేకున్న మరి నీ తావదెచటరా?
నామనసు నుండుటకు నన్ను సృజియించితివి
నామనసు నందెగద నానాథ నీసాగను!

నీవు నాస్వామివి - నేను నీ దాసినీ
నేను లేకను నీవు నిలువలేవుర స్వామి!
నీవు నా స్వామివీ - నేను నీ దాసినీ

# వివరించి నే నెటుల?

వివరించి నే నెటుల విప్పి జెప్పుదునమ్మా?
మనములో జ్వలియించు మర్మ వేదననూ!
వివరించి నే నెటుల విప్పి జెప్పుదునమ్మా?

రాతి గుండెను జేసి రమియింప మానితిని
విభుని నామమును నే విడిచితిని జపియింప
కన్నీళ్ళ తొణుకుటను కొంత నే నొదిలితిని!

వివరించి నే నెటుల విప్పి జెప్పుదునమ్మా?
మనములో జ్వలియించు మర్మ వేదననూ!

కలలు గాంచుట మాని విలపించుటలు మాని
వీణామీటుట నొదిలి విమలగీతము నొదిలి
మౌనముగ మర్మముగ మనసు దాచితిగదే!

వివరించి నే నెటుల విప్పి జెప్పుదునమ్మా?
మనములో జ్వలియించు మర్మ వేదననూ!

ఇంత జేసినగాని వింతాయె నా బ్రతుకు
అణువణువు నాతనువు నావరించెను స్వామి
మనసు మలుపుల జేరి మథయించు జ్వాలలను

వివరించి నే నెటుల విప్పి జెప్పుదునమ్మా?
మనములో జ్వలియించు మర్మ వేదననూ!
వివరించి నే నెటుల విప్పి జెప్పుదునమ్మా?

# కనులున్న వెందుకే

కనులున్న వెందుకే గాంచగా నిను స్వామి
కనులెందు కింక మఱి గనలేని నీరూపు!
కనులున్న వెందుకే గాంచగా నినుస్వామి!

పక్షి పలుకగ నులికి పరగ నీవనుకొంచు
పండుటాకులు రాల పలవరించెద నిన్ను
ఎదురు తెన్నులు జూతు నేమఱక ప్రతిక్షణము!

కనులున్న వెందుకే గాంచగా నిను స్వామి
కనులెందుకింక మఱి గనలేని నీరూపు!

కనురెప్ప వ్రాల్పగా కనుమఱుగు నాదువని
రెప్పవ్రాల్పక నేను రిక్కవలె నైతిగద
అడవి పూవుకు వోలె నన్నిటను శూన్యమై!

కనులున్న వెందుకే గాంచగా నిను స్వామి
కనులెందు కింక మఱి గనలేని నీరూపు!

కనులె నీవై తివిక గనలేను నితరముల
నిను జూడ నాతలపు నిజముగా భ్రమయేమొ!
అణువణువు నాతనువు నావరించితివిగా!

కనులున్న వెందుకే గాంచగా నిను స్వామి
కనులెందుకింక మఱి గనలేని నీరూపు!
కనులున్న వెందుకే గాంచగా నిను స్వామి

# ఈ మేలుకొలుపు లిక

ఈ మేలుకొలుపులిక ఎంతనీ బాడనుర!
ఇంత నిద్దురబోవ వింత గాదటరా!
ఈ మేలుకొలుపులను ఎంతనీ బాడనుర!

కుక్కురోక్కో యంచు కోళ్ళు కూసెను జూడు
శవ్యముల ధ్వనులతోఁ కలకలముబడె వీథి
ఇంత నిద్దుర యేల యిక నైన మేల్కొనర!

ఈ మేలుకొలుపులిక ఎంతనీ బాడనుర!
ఇంత నిద్దురబోవ వింత గాదటరా!

బాలభానుడు వచ్చి బంగారు కిరణముల
కిలకిలా రావములు కీరములు బలికెనూ
వ్రజకిశోరులు అదిగో వచ్చి నిలిచిరి చూడు!

ఈ మేలుకొలుపులిక ఎంతనీ బాడనుర!
ఇంత నిద్దురబోవ వింత కాదటర?

నా మేలు కొలుపులను నవగీతికను వినుచు
దొంగ నిద్దురలతో తొలుకాడుచుంటివా!
నిండారు నగవుతో నిలువరా నా ముందు

ఈ మేలుకొలుపులిక ఎంతనీ బాడనుర!
ఇంత నిద్దురబోవ వింత కాదటరా!
ఈ మేలుకొలుపులను ఎంతనీ బాడనుర!

# కాటుక కఱిగిన కన్నులివే

కాటుక కఱిగిన కన్నులివే
కలత బొందినా హృదయమిదే
అఱచి పలుమారు పిలిచి వేసరిన
అలసి పోయినా యధరమిదే! ...కాటుక

పూవులు కోసిన పూజలు చేసిన
పులకిత విచలిత కరములివే
తిరిగి తిరిగి నీ తావుల వెదకుచు
అఱిగి పోయినా పదములివే! ...కాటుక

పాడిపాడి నీ మధుర గీతముల
వలవల బోయిన స్వరములివే
లయతాళములను విడువడి, వారిగిన
లతవలె వాగిలే గీతమిదే! ...కాటుక

తలచి తలచి నిను జపధ్యానములతో
తరిగిపోయినా మనసు యిదే
అన్నిటి మఱచీ నిన్ను రమించెడి
ఆత్మ యిదే! జేకొనుము ప్రభూ! ...కాటుక

కాటుక కఱిగిన కన్నులివే
కలత బొందినా హృదయమిదే
అఱచి పలుమారు పిలిచి వేసరిన
అలసిపోయినా యధరమిదే! ...కాటుక

# కలిసిపోనీర /

కలసిపోనీర నీ కన్నులలో కృష్ణా!
నిలిచిపోనీర నీ నీడలలో కృష్ణా!
కలిసిపోనీర నీ కన్నులలో కృష్ణ!

కలువ కన్నుల సోయ
గము జూడనీరా
నీచలువ చూపులలో నిండిపోనీరా!

కలిసిపోనీర నీ కన్నులలో కృష్ణా!
నిలిచిపోనీర నీ నీడలలో కృష్ణా!

నీ యడుగు జాడలలో
నీ వరుగు నీడలతో
నే జోగినిగ నిలిచి నీగీతిం బాడెదర

కలిసిపోనీర నీ కన్నులలో కృష్ణా
నిలిచిపోనీర నీ నీడలలో కృష్ణ!

సఖి యను మనసును దెలిసి
సరగునను గావరా
ఇన్ని మారులు బిలువ నింత చలమేలరా?

కలిసిపోనీర నీ కన్నులలో కృష్ణ
నిలిచిపోనీర నీ నీడలలో కృష్ణ!
కలిసిపోనీర నీ కన్నులలో కృష్ణా!

# పోకిరీ కృష్ణుని

పోకిరీ కృష్ణునీ పొగరణప యెవరమ్మా!
నామనను ఒకటొగద నాతి! కృష్ణుని మలవ
పోకిరీ కృష్ణునీ పొగరణప యెవరమ్మా!

ఇందుగల డందుగల డెందెందో గలడంచు
పొందు గూడగ నతని పొలతి! వెదకుదును గద
నా హృదయ కమలమున నాతి బంధించితిని!

పోకిరీ కృష్ణునీ పొగరణప యెవరమ్మా!
నామనను ఒకటొగద నాతి కృష్ణుని మలవ!

అష్ట భార్యలతోడ యిష్ట సఖులతోడ
అంతకోట్లను గూడి యలరేటి స్వామిని
ముద్దుగా నామనను ముసులలో ద్రిప్పితిని!

పోకిరీ కృష్ణునీ పొగరణప యెవరమ్మా!
నామనను ఒకటొగద నాతి కృష్ణుని మలవ!

భక్తితో దలవడిన భగవంతుడోదు నే
అంజలితో నే నతని యాట గట్టించితిని
చిత్రమున నే నతని శిల్పముగ మార్చితిని!

పోకిరీ కృష్ణునీ పొగరణప యెవరమ్మా!
నా మనను ఒకటొగద నాతి! కృష్ణుని మలవ!
పోకిరీ కృష్ణునీ పొగరణప యెవరమ్మా!

# నీ వేణునాదమున

నీ వేణునాదమున నీ మధుర గీతిలో
ఎన్ని సుధలున్నవిర? ఎంత మధువుందీ?
నీ వేణు నాదమున నీ మధుర గీతిలో!

ఎటనుండో వినవచ్చు నీవో మధురశృతులు
దివ్యానుభూతులతో దిశలన్ని వినిపించు
నేనొందు పరవశము నీ చిత్రమిది గాద?

నీ వేణునాదమున నీ మధుర గీతిలో
ఎన్ని సుధలున్నవిర? ఎంత మధువుందీ!

నీ గీతి పిలుపులో నిండారు వలపులో
అణువణువు నాతనువు నానందమున మునుగు
నే తేలిపోదురా! నింగి తెలిమబ్బుగా!

నీ వేణు నాదమున నీ మధుర గీతిలో
ఎన్ని సుధ లున్నవిర? ఎంత మధువుందీ?

నీ మురళి నాదమున సకలమంతయు కరుగు
నే తనగ నెంతరా? నీదాసి నే గాన?
నీ నాదస్వరములో నిలిచిపోనీర నను!

నీ వేణు నాదమున నీ మధుర గీతిలో
ఎన్ని సుధలున్నవిర? ఎంత మధువుందీ?
నీ వేణు నాదమున నీ మధుర గీతిలో!

# పూవునై వికసించి

పూవునై వికసించి పూర్ణ సౌరభమూ
అంతటా విరజిమ్మి యలరుదును భువినీ!
పూవునై వికసించి పూర్ణ సౌరభమూ!

గాలి కెమ్మెరలలో
కలిసి మోసీబోదు
వనమంత గంధముగ నొప్పారా జేయుదును!

పూవునై వికసించి పూర్ణ సౌరభమూ
అంతటా విరజిమ్మి యలరుదును భువిని

క్రిమికుల ప్రాణమై
భ్రమరముల జీవమై
సర్వసృష్టికి నవ సౌందర్య నిలయమై

పూవునై వికసించి పూర్ణ సౌరభమూ
అంతటా విరజిమ్మి యలరుదును భువినీ!

తెలి వొడలోనుండి
తెగి ధాత్రిపై వ్రాలి
జీర్ణమగుదుచు ధూళి పూర్ణమై స్వామిలో!

పూవునై వికసించి పూర్ణ సౌరభమూ!
అంతటా విరజిమ్మి యలరుదును భువినీ!
పూవునై వికసించి పూర్ణ సౌరభమూ!

# అందాల మురళి

అందాల మురళి నా కందింపరా కృష్ణ
నే మురళి మ్రోయింతు నీవు నాట్యము సేయ
అందాల మురళి నా కందింపరా కృష్ణ!

బృందావనములోని
అందాల గోపికను
చందముగ నాతోడ సరసమాడుము రా!

అందాలమురళి నా కందింపరా కృష్ణ
నే మురళి మ్రోయింతు నీవు నాట్యముసేయ!

నా మురళి శృతులతో
నాట్యమాడగ నీవు
కోటి దీపాలున్న కోవెలగ మారాలి!

అందాల మురళి నా కందింపరా కృష్ణ
నే మురళి మ్రోయింతు నీవు నాట్యముసేయ

నీ చూపు వెన్నెలల
నే కలువ నైపోదు
నీ పూర్ణ కమలమున నే రేకనైపోదు!

అందాల మురళి నా కందింపరా కృష్ణ
నే మురళి మ్రోయింతు నీవు నాట్యముసేయ
అందాల మురళి నా కందింపరా కృష్ణ!

# ఈ పూల తీవెలో

ఈపూల తీవెలో నేనుంటి పూవుగా
నాయెదుట భ్రమరముగ నాట్యమాడర స
ఈపూల తీవెలో నేనుంటి పూవుగా

అరవిరిసి నేనుంటి
అందాల నొలుకుచును
ననుజుట్టి తిరుగుచును నాట్యమాడ

ఈ పూలతీవెలో నేనుంటి పూవుగా
నాయెదుట భ్రమరముగ నాట్యమాడర స

నను ముద్దు సేయుచును
నను పులకరించుచును
నవ గీతమును బాడి నాసుధను గ్రో

ఈపూల తీవెలో నేనుంటి పూవుగా
నాయెదుట భ్రమరముగ నాట్యమాడర స

తల్లివాడిలో నుండి
తరలి నీకై వత్తు
నీ నాట్య గానముల నే గలిగిపోదు

ఈపూల తీవెలో నేనుంటి పూవుగా
నాయెదుట భ్రమరముగ నాట్యమాడర స
ఈపూల తీవెలో నేనుంటి పూవుగా!

# నిను విడిచి

నిను విడిచి నే బ్రదుకలేను - నా స్వామి
నిను విడిచి నే నిలువలేను - నా స్వామి
నిను విడిచి నే నిలువలేను

నీ నామమును బలుక
నిలువెల్ల నీరౌదు
తనువంత పులకరించి తన్మయము పొందుదును

నిను విడిచి నే బ్రదుకలేను - నా స్వామి
నిను విడిచి నే నిలువ లేను

అడుగడుగునను నీదు
ఆశింతు పదధ్యానముల
కనురెప్ప లార్పకను గనుచుందు కొంగ్రొత్త

నిను విడిచి నే బ్రదుకలేను - నా స్వామి
నిను విడిచి నే నిలువలేను!

నా జీవితమునందు
నాలోని భాగమవు
కల్లగా దీ మాట గనుగొనుము నా మనసు!

నిను విడిచి నే బ్రదుకలేను - నా స్వామి
నిను విడిచి నే నిలువలేను - నా స్వామి
నిను విడిచి నే నిలువలేను

# దిక్కులను వెదకితిని

దిక్కులను వెదకితిని దిశలన్ని వెదకితిని
చుక్కవలె నాస్వామి చక్కగా రారా
దిక్కులను వెదకితిని దిశలన్ని వెదకితిని

కనులు కాయులు కాచ
గనుచుంటి నీ కొఱకు
చేయెత్తి జూచుచును చిత్రముగ నేనైతి

దిక్కులను వెదకితిని దిశలన్ని వెదకితిని
చుక్కవలె నాస్వామి చక్కగా రారా!

ఏ దిశను నీవొచ్చి
ఎటుబోదువో యనుచు
అన్నివైపుల కనుల నలరి త్రిప్పుచునుంటి

దిక్కులను వెదకితిని దిశలన్ని వెదకితిని
చుక్కవలె నాస్వామి చక్కగా రారా

నీ చక్కదనములో
నే నిలిచి బోదురా
నీ మహాజ్యోతిలో నే గలియ కాంతురా!

దిక్కులను వెదకితిని దిశలన్ని వెదకితిని
చుక్కవలె నాస్వామి చక్కగా రారా!
దిక్కులను వెదకితిని దిశలన్ని వెదకితిని!

## ఒంటెపై పయనించు

ఒంటెపై పయనించు ఓ బాటసారి
నా పలుకు దెలుపుమా నా స్వామితోడా!
నా పలుకు దెలుపుమా! నా స్వామి తోడా!

నిదుర నీరము మాని
నీ పైన ప్రేమతో
చివటి ప్రాణము తోడ చేడె నిలిచిన దనుమా!

ఒంటెపై పయనించు ఓ బాటసారి!
నా పలుకు దెలుపుమా నా స్వామితోడా!

క్షణ మొక్క దినముగా
దిన మొక్క యుగముగా
మనసు శిలువై నిన్ను మదిదలచుచున్న దను!

ఒంటెపై పయనించు ఓ బాటసారి!
నా పలుకు దెలుపుమా నా స్వామితోడా!

స్వామి! స్వామీ! యనుచు
స్వరముగా మారెనను
చిత్రమును జూచుచును శిల్పముగ మారెన

ఒంటెపై పయనించు ఓ బాటసారి!
నా పలుకు దెలుపుమా నా స్వామితోడా!
నా పలుకు దెలుపుమా నా స్వామితోడా!

# ఎచ్చటెచ్చట ఎన్ను

ఎచ్చ టెచ్చటో నిన్ను వెదకి యలసితినీ
ఇచ్చ టున్నా వనుచు నిపుడె దెలిసెను స్వామి!

కొండలను వెదకితిని కోనలను వెదకితిని!
నా వెనుక నుంటివని నాకు దెలియక పోయె!

ఎచ్చ టెచ్చటో నిన్ను వెదకితిని స్వామీ!
ఇచ్చ టున్నావనుచు నిపుడె దెలిసినదీ!

గుడులన్ని వెదకితిని గోపురాల్ వెదకితిని!
నా ప్రక్క నుంటివని నాకు దెలియక పోయె!

ఎచ్చ టెచ్చటో నిన్ను వెదకితిని స్వామీ!
ఇచ్చ టున్నా వనుచు నిపుడె దెలిసినదీ!

తిరునాళ్ళ వెదకితిని తీర్థముల వెదకితిని!
నా కనుల నుంటివని నాకు దెలియక పోయె!

ఎచ్చ టెచ్చటో నిన్ను వెదకితిని స్వామీ!
ఇచ్చ టున్నావనుచు నిపుడె దెలిసినది!

శిలలలో వెదకితిని శిల్పముల వెదకితిని!
నా మనసు నుంటివని నా కిపుడు దెలిసినది!

ఎచ్చ టెచ్చటో నిన్ను వెదకితిని స్వామీ!
ఇచ్చ టున్నావనుచు నిపుడె దెలిసినదీ!

# అద్దంలో నా రూపు

అద్దంలో నా రూపు అలరి జూడగలేను!
నా రూపు నే జూడ నా కేలనో వెఱపు!
అద్దంలో నా రూపు అలరి జూడగలేను!

నిండు చందురువంటి నెమ్మొగము నగమాయె!
కలువ కన్నులు వాడి కాంతి వెల వెల వోయె!
బొట్టు కాటుక చెఱగి పొలతి నే నెటులైతి!

అద్దంలో నా రూపు అలరి జూడగలేను!
నా రూపు నేజూడ నా కేలనో వెఱపు!

కనులు ధారలు గట్టె కంపించు నణువణువు!
నిశ్చేష్టనై నేను నింగి జూచుచు నుందు!
కలవంపు బ్రదుకాయె కల్లగా దీ మాట!

అద్దంలో నా రూపు అలరి జూడగ లేను!
నా రూపు నేజూడ నా కేలనో వెఱపు!

నాస్వామియెపుడొచ్చి నను జేర్చి హృదయమున
ప్రక్క-ప్రక్కన నుండ పరవశము జెందించు!
అపుడె యద్దము జూతు అందాలు పుంకింప!

అద్దంలో నా రూపు అలరి జూడగ లేను!
నా రూపు నే జూడ నా కేలనో వెఱపు!
అద్దంలో నా రూపు అలరి జూడగలేను!

# అన్ని వైపులనుండి

అన్ని వైపుల నుండి ఆపదలు ముంచెనూ!
ఇన్నిటికి కారణము ఈవురా కృష్ణా!
ఇన్నిటికి కారణము ఈవురా కృష్ణా!

కోకిలలు దూరముగ కొసరి కూతలు కూసె!
చిలుకలవి తరులపై చిత్రముగ పలికె గద!
నెమిలి నృత్యము జేసె నా మొగము చినబోవ!

అన్ని వైపులనుండి యాపదలు ముంచెనూ
ఇన్నిటికి కారణము ఈవురా కృష్ణా!

మందపవనుడు వీచె మలయ గంధములతో!
లతలన్ని వికసించె లజ్జింప నా మొగము!
చల్లనీ జాబిల్లి ఝల్లుమని వెలిగె గద!

అన్ని వైపుల నుండి యాపదలు ముంచెనూ!
ఇన్నిటికి కారణము ఈవురా కృష్ణా!

నీ విరహమునగదా నేనిటుల నైపోతి!
విరహమున జ్వలియించి వేధింప దగున యిటుల!
నా మనసు దెలియుదా నవమోహనాంగా!

అన్ని వైపులనుండి యాపదలు ముంచెనూ!
ఇన్నిటికి కారణము ఈవురా కృష్ణా!
ఇన్నిటికి కారణము ఈవురా కృష్ణా!

## అలక లల్లాడగా

అలక లల్లాడగా అందాలు చిందగా!
నా యెదుట నిలువరా నవమోహనాంగా!
నా యెదుట నిలువరా నవమోహనాంగా!

నుదుటిపై కుంకుమల నొవ్వగా బెట్టెదను!
కన్నులకు దిద్దుదును కాటుకలు సొంపుగా!
నెమలి పింఛమును నీ సిగ్గుగా నుంచెదను!

అలక లల్లాడగా అందాలు చిందా!
నా యెదుట నిలువరా నవమోహనాంగా!

ఒడలంత చందనము నొత్తుగా బూసెదను!
కమనీయ కౌస్తుభము కంఠమున వేసెదను!
వేణువును నీ కిత్తు వేగ యిటు రా రమ్ము!

అలక లల్లాడగా అందాలు చిందా!
నా యెదుట నిలువరా నవమోహనాంగా

కాళ్ళకీవౌ గజ్జియలు మొలకు మువ్వలు గట్టి
ముత్యాలహారమును మురిపెముగ వేతురా
కనులార నినుగాంచి కడతేరెద స్వామి!

అలక లల్లాడగా అందాలు చిందగా
నా యెదుట నిలువరా నవమోహనాంగా
నా యెదుట నిలువరా నవమోహనాంగా

## ఇసుమంత నీ దయకు

ఇసుమంత నీదయకు ఇన్ని యాతనలటర!
కను జూపు కొఱకునై కడుదీర్ఘ వ్రతములా!
ఇసుమంత నీ దయకు ఇన్ని యాతనలటర!

కడలి తరగలవోలె నడలుచును ప్రతిక్షణము
కాలచక్రమువోలె కదులుచును కఱుగుచును
నిను వేడుచుంటి గద! నీమనసు గఱుగదా!

ఇసుమంత నీదయకు ఇన్ని యాతనలటర!
కను జూపు కొఱకునై కడుదీర్ఘ వ్రతములా!

చేతఁ మురళిని దాల్చి చిన్నారి పింఛమున
పట్టుపీతాంబరము వరగ వైజాంతితో
నాముందు నిలుతువా! నాయాస వృథయగున!

ఇసుమంత నీదయకు ఇన్ని యాతనలటర!
కను జూపు కొఱకునై కడుదీర్ఘ వ్రతములా!

ఇటుల నను విలపింప నిది న్యాయమా నీకు!
అలసి సొలసితి స్వామి యడుగు వేయగలేను
ఆదుకొని హత్తుకొని యానంద మొలికించు

ఇసుమంత నీ దయకు ఇన్ని యాతనలటర!
కను జూపు కొఱకునై కడుదీర్ఘ వ్రతములా!
ఇసుమంత నీదయకు ఇన్ని యాతన లటర!

# కల చెఱిగి మది చెదిరి

కలచెఱిగి మదిచెదిరి కఱిగెనోయమ్మా!
ఆమీద నేమాయో నదియెఱుఁగ నమ్మా
కలచెఱిగి మదిచెదిరి కఱిగెనోయమ్మా

చిన్నికృష్ణుడు వచ్చి చెన్నుగా నాకలలో
మల్లెపూవుల దండ, తెల్ల కలువలను
నవ్వుచూ త్రుళ్ళుచూ నాకురుల ముడిచెనే

కలచెఱిగి మదిచెదిరి కఱిగెనోయమ్మా
ఆమీద నేమాయె నది యెఱుగనమ్మా

మురళి కృష్ణుడు వచ్చి ముద్దుగా నా యెదుట
నా మోము తన చేత నయముగా పైకెత్తి
నా నుదుట కుంకుమను నర్మముగ దిద్దెనే!

కల చెఱిగి మది చెదిరి కఱిగెనో యమ్మా!
ఆ మీద నేమాయో నది యెఱుగనమ్మా!

అంజలిని నేజాచి యాశ తెలుపగనూ?
కూర్మి నే తలవంచి కోర్కె దెలుపగనూ!
ఏమనుచు దెలిపెనో యెఱుగనే ఓ చెలియ!

కల చెఱిగి మది చెదిరి కఱిగెనో యమ్మా!
ఆ మీద నేమాయె నదియెఱుగ నమ్మా!
కల చెఱిగి మది చెదిరి కఱిగెనోయమ్మా

# ఉత్తరపు దిశయందు

ఉత్తరవు దిశయందు నొక్క చోటున నుండు
ధృవతార జూడగా చోద్యమగు చెలియా!
ధృవతార జూడగా చోద్యమగు చెలియా

అభయ హస్తమువోలె నలరి యుత్తరమందు
అటు కదల కిటు కదల కవని యంబరములు
దయజూచు స్వామివలె దాను బరికించుగా!

ఉత్తరవు దిశయందు నొక్క చోటున నుండు
ధృవతార జూడగా చోద్యమగు చెలియా

నా స్వామి నాసాగ్ర నవమౌక్తికము యేమొ!
వెన్నెలల వండినా విలువగల ముత్యమో!
ఆకాశ పందిరిలో నలరు పూమొగ్గేమొ

ఉత్తరవు దిశయందు నొక్క చోటుననుండు
ధృవతార జూడగా చోద్యమగు చెలియా!

భక్తులను బరికింప వరగ నిల్చెనో యేమొ
వేదనల దొలగింప వేచియుండెనో యేమొ
నా స్వామి దూతగా నా మదికి దోచుగదె!

ఉత్తరవు దిశయందు నొక్క చోటున నుండు
ధృవతార జూడగా చోద్యమగు చెలియా
ధృవతార జూడగా చోద్యమగు చెలియా!

# పొన్నచెట్టూ క్రింద

పొన్న చెట్టూ క్రింద పొలుపుగా కృష్ణుడూ!
ఎన్నెన్నో చిత్రముల నింపుగా జేసెనే
ఎన్నెన్నో చిత్రములు నింపుగా జేసెనే!

పొన్న చెట్టూ నీడ పొలుపుగా నే జేరి
ఒక్కొక్క పూవుచూ ఒనర నేరుచుచుండ
నా వెనుక తా వచ్చి నా కనులు మూసెనే

పొన్న చెట్టూ క్రింద పొలుపుగా కృష్ణుడూ!
ఎన్నెన్నో చిత్రముల నింపుగా జేసెనె

పొన్న నీడను జేరి పొందుగను కూర్చుండి
పూలదండను నేను పొసగ గ్రుచ్చుచునుండ
చిఱు చేతులను జట్టి చిత్రముగ నవ్వెనే

పొన్న చెట్టూ క్రింద పొలుపుగా కృష్ణుడూ!
ఎన్నెన్నో చిత్రములు నింపుగా జేసెనే!

పొన్నతరు క్రీనీడ చిన్ని నిద్దుర దీయ
నా హృదయ పీఠమున నా చిన్ని కృష్ణుడు
నగ్నముగ చిందులను నాట్యంబు లాడెనే!

పొన్న చెట్టూ క్రింద పొలుపుగా కృష్ణుడూ!
ఎన్నెన్నో చిత్రములు నింపుగా జేసెనే!
ఎన్నెన్నో చిత్రముల నింపుగా జేసెనే!

# కృష్ణదాసీ పలుకు

కృష్ణదాసీ పలుకు కృతికి రాగము నాదు!
కాలియందెకు కదులు గజ్జైన వెలతూ
కాలి యందెకు కదులు గజ్జైన వెలతూ

ఎన్నెన్నొ రాగముల చెప్పి కృష్ణుని బాడి
ప్రణయ గీతములతో భరతనాట్యము జేయు
కృష్ణదాసి చేతి పుష్పహారము నాదు

కృష్ణ దాసీ పలుకు కృతికి రాగమునాదు
కాలియందెకు కదులు గజ్జైన వెలతూ

చెంగావి చీరపై రంగుపూ రవికపై
మల్లెలను మొల్లలను మంచి చేమంతులను
వన్నె లొలికెడి దాసి వాల్జడను నేనాదు

కృష్ణ దాసీ పలుకు కృతికి రాగము నాదు
కాలి యందెకు కదులు గజ్జైన వెలుతూ

స్వామి మెడలో వేయు వరమాల నే నాదు
పలుకు పాటలలోని భావమును నే నాదు
ఆనందమున రాల్చు అశ్రువులు నేనాదు

కృష్ణ దాసీ పలుకు కృతికి రాగము నాదు
కాలియందెకు కదులు గజ్జైన వెలుతూ!
కాలియందెకు కదులు గజ్జైన వెలుతూ!

# కన్నె రావే నాదు

కన్నె రావే నాదు కలయేమొ తెలుపుమను!
చిన్ని కృష్ణుడు జేయు చిత్రములు యేమేమొ
కన్నె రావే నాదు కలయేమొ తెలుపుమను

మురళి నూదుచు నూత్న సరళగీతము బాడ
నవమోహనంబుగా నాట్యమాడుచు గులుక
దరిజేర నేనతని జరిగి యెటులో బోవు

కన్నె రావే నాదు కలయేమొ తెలుపుమ
చిన్ని కృష్ణుడు జేయు చిత్రములు యేమేమొ

వైజయంతిని దాల్చి వయ్యార మొలికించి
కనుసైగలను నన్ను గాఢపరవశ జేయు
కౌగిలింపగ బోవ కరిగి కనుచాటగును

కన్నె రావే నాదు కలయేమొ తెలుపుమను
చిన్ని కృష్ణుడు జేయు చిత్రములు యేమేమొ

అధరమాసింప నే నటుజరుగ నిటుజరుగు
వదనమాసింప నే పైపైని విహరించు
ఆత్మ నర్పింపంగ నందుకొన డెందుకో!

కన్నె రావే నాదు కలయేమొ తెలుపుమను
చిన్ని కృష్ణుడు జేయు చిత్రములు యేమేమొ
కన్నె రావే నాదు కలయేమొ తెలుపుమను!

# చందమామే మనకు

చందమామే మనకు సాక్షిరా స్వామీ
నీకు నాకూ మధ్య నిలిచినా పెద్దా
చందమామే మనకు సాక్షిరా స్వామీ!

ఇసుక తిన్నెలపైని పొసగినా వలపులకు
ఆనాడు జేసినా అన్ని బాసలకూ
ఈ చలువ వెన్నెలే యెనలేని సాక్షిరా!

చందమామే మనకు సాక్షిరా స్వామీ
నీకు నాకూ మధ్య నిలిచినా పెద్దా

ఈ వాగు సోనలను ఈ పండు వెన్నెలను
అందముగ జలకములు ఆడి మన మురుపురమూ
చేతిలో చేయివేసి చేసినా ప్రతినలకు!

చందమామే మనకు సాక్షిరా స్వామీ
నీకు నాకూ మధ్య నిలిచినా పెద్దా

చందమామే సాక్షి చంద్రకాంతులె సాక్షి
చందురునిలో నున్న కందు మచ్చే సాక్షి
అలుగకుము కలగకుము అలరించు స్వామి నను!

చందమామే మనకు సాక్షిరా స్వామీ
నీకు నాకూ మధ్య నిలిచినా పెద్దా
చందమామే మనకు సాక్షిరా స్వామీ!

## విశ్వరూపము గలుగు

విశ్వరూపము గలుగు వేణుగోపాలుడు
తానిటుల నుండునని తన మనసు తెలిపెనే
విశ్వరూపము గలుగు వేణు గోపాలుడు!

ఆకలిని నల్లాడు
అవిటి భిక్షాపాత్ర
అన్నమై, రొట్టెయై యలరి తా నుండునని

విశ్వరూపము గలుగు వేణు గోపాలుడు
తానిటుల నుండునని తన మనసు తెలిపెనే

పొట్ట చేతను బట్టు
పుట్టు గ్రుడ్డంధునీ
జోలిలో పైసయై వాలి తా నుండునని!

విశ్వరూపము గలుగు వేణు గోపాలుడు
తానిటుల నుండునని తన మనసు తెలిపెనే

అన్నాతురుల యొక్క
ఆర్తనాదము నందు
పిడికెలీ భిక్షమై ప్రీతిఁ దా నుండునని!

విశ్వరూపము గలుగు వేణు గోపాలుడు
తానిటుల నుండునని తన మనసు తెలిపెనే
విశ్వరూపము గలుగు వేణుగోపాలుడు!

# ఈ విరహ యాత్రలో

ఈ విరహ యాత్రలో ఎన్ని మజిలీలో
సన్నిధిని నిను జేర ఎన్ని కన్నీళ్లో!
ఈ విరహ యాత్రలో ఎన్ని మజిలీలో

నీ మురళీ స్వనములను నే వినగ వెడలితిని
పర్వతము లెన్నింటి పయనింప వలెనో!
అపుడయిన నాదు మది యాశ ఫలియించునా

ఈ విరహ యాత్రలో ఎన్ని మజిలీలో
సన్నిధిని నిను జేర ఎన్ని కన్నీళ్లో!

భువన మోహనమైన పూర్ణ రూపము జూడ
అడవు లెన్నింటిని నడయాడవలెనో
అపుడయిన నాదు మది యాశ ఫలియించునా!

ఈ విరహ యాత్రలో ఎన్ని మజిలీలో
సన్నిధిని నిను జేర ఎన్ని కన్నీళ్లో

నీ మహాజ్యోతిలో నే గలియ నుంకింప
ఎన్ని యాటంకముల నీదేర వలెనో!
అపుడయిన నాదు మది యాశ ఫలియించునా!

ఈ విరహ యాత్రలో ఎన్ని మజిలీలో
సన్నిధిని నిను జేర ఎన్ని కన్నీళ్లో!
ఈ విరహ యాత్రలో ఎన్ని మజిలీలో

# ఇంతింత కన్నులే

ఇంతింత కన్నులే ఎంత చక్కని స్వామి!
ఈ కనులు చాలవే ఆ కనులు జూడా!
ఇంతింత కన్నులే ఎంత చక్కని స్వామి!

తెల్ల కలువల వోలె
నుల్లమును రంజించు
ఝల్లుమను నామేను పల్లవించును వలపు!

ఇంతింత కన్నులే ఎంత చక్కని స్వామి
ఈ కనులు చాలవే ఆ కనులు జూడా!

క్రీగంటి జూపులను
తీగవలె పెనవైచు
అధః మదురును నాదు అంగములు ద్రవియించు

ఇంతింత కన్నులే ఎంత చక్కని స్వామి
ఈ కనులు చాలవే ఆ కనులు జూడా!

నను సైకములు గ్రమ్మ
నన్ను నేనే మఱతు
ఏ లోకములలోనో నేను విహరింతునే!

ఇంతింత కన్నులే ఎంత చక్కని స్వామి!
ఈ కనులు చాలవే ఆ కనులు జూడా!
ఇంతింత కన్నులే ఎంత చక్కని స్వామి!

# వీధి దీపమంగనై

వీధి దీపమునునై వెలయు నా తుదికోర్కె
నా మనసులో కాంక్ష నలుగురూ వినుడు
నా మనసులో కాంక్ష నలుగురూ వినుడు

దీపమ్మై నే వీధి దిశల దీప్తిని చింది
సకల జీవులకు నే సంతసము కలిగించి
నాలోన యణగిపో నాకోర్కె యిది వినుడూ

వీధి దీపమునునై వెలయు నా తుదికోర్కె
నా మనసులో కోర్కె నలుగురూ వినుడు

ఇలు వాకిలిలేని చెల్లనీ జీవులకు
తల్లినై పిల్లనై తగ స్నేహితుండనై
ఆదరించగ జేయు ఆదియు నా తుదికోల్కె

వీధి దీపమునునై వెలయు నా తుదికోర్కె
నా మనసులో కాంక్ష నలుగురూ వినుడు

వెలిగి నే కొడికట్టి వెలవెలా బోవుచును
స్నేహధారలు తరిగి చెదిరిపోవగ నేను
ఆ స్వామి జ్యోతిలో అణగి పోవగ కాంక్ష

వీధి దీపమునునై వెలయు నా తుది కోర్కె
నా మనసులో కాంక్ష నలుగురూ వినుడు
నా మనసులో కాంక్ష నలుగురూ వినుడు!

# చిందెరా! నా మనసు

చిందెరా నా మనసు కందెరా హృదయం
చిన్నిగోపాల నీ వన్నెలను జూచి
చిందెరా నా మనసు కందెరా హృదయం

ఎన్ని అచ్చటలురా
ఎన్ని ముచ్చటలురా
అందాల స్వామి నీ యంద చందములు

చిందెరా నా మనసు కందెరా హృదయం
చిన్నిగోపాల నీ వన్నెలను జూచి

పొన్న చెట్టుమీద
పొలుపుగా కూర్చుండి
మురళి నూదెడి సొగసు మఱి దెల్పదరమా!

చిందెరా నా మనసు కందెరా హృదయం
చిన్నిగోపాల నీవన్నెలను జూచి!

రాసక్రీడలు జేయు
రమణా నిను మది దలప
నా మనసు నలుసులై నిలిగిపోయెను జూడు

చిందెరా నా మనసు కందెరా హృదయం
చిన్నిగోపాల నీ వన్నెలను జూచి
చిందెరా నా మనసు కందెరా హృదయం!

# ఏల యిట్లులైతినో

ఏల యిట్లులైతినో యెఱుగవా నాస్వామీ!
చిగురువంటి మేను చిత్రముగ మారెరా!
ఏల యిట్లులైతినో యెఱుగవా నాస్వామీ!

చంద్రబింబవు మొగము ఇంద్రధనునా సదుమా
బంగారు మెఱుపంటి రంగుబుగ్గల సొగసు
వెలవెలా బోయెరా తెలతెలా బోయెరా

ఏల యిట్లులైతినో యెఱుగవా నాస్వామీ!
చిగురువంటి మేను చిత్రముగ మారెరా

నెమలిపింఛమువంటి నెఱుల రూపము మారె
కలువపూవులవంటి కనులకాంతులు జారె
మాలతీ లతవంటి మనసు తీపులు మారె

ఏల యిట్లులైతినో యెఱుగవా నాస్వామీ!
చిగురువంటి మేను చిత్రముగ మారెరా

ఎదురుచూపులు జూచి కదురువలె తిరిగితిని
కనికరము లేదాయె కలకాల మిటులేన!
శబరివలె నేనుంటి శాంతిగూర్పగ రావ!

ఏల యిట్లులైతినో యెఱుగవా నాస్వామీ!
చిగురువంటి మేను చిత్రముగ మారెరా
ఏల యిట్లులైతినో యెఱుగవా నాస్వామీ!

# ఎన్నాళ్ళు బిలుతురా?

ఎన్నాళ్ళు బిలుతురా చిన్ని గోపాలా
వన్నె చిన్నెలు పొగడి వాడిపోయెను మనసు
ఎన్నాళ్ళు బిలుతురా చిన్ని గోపాలా!

కన్నె మనసును దోచి కలకలా నవ్వేవు
చిలుకవలె దూరముంగ చిత్రముగ బలికేవు
మనసు దీరగ నన్ను మది హత్తుకోననీవు

ఎన్నాళ్ళు బిలుతురా చిన్ని గోపాలా
వన్నె చిన్నెలు పొగడి వాడిపోయెను మనసు

నెమిలి పింఛముతోడ నీలైన మొగముతో
మురళి నూదుచు భువనమోహనము చిందేవు
మోము మోమున జేర్చి ముద్దుగోననీవుగా

ఎన్నాళ్ళు బిలుతురా చిన్ని గోపాలా
వన్నె చిన్నెలు పొగడి వాడిపోయెను మనసు

అనుగుదామరల గను నంటనీ వెందుకని!
పొందుగోరగ నీవు పొసగనీ వెందుకని!
జ్యోతిజ్యోతిని గలువ బ్రీతిజూపవదేల!

ఎన్నాళ్ళు బిలుతురా చిన్ని గోపాలా!
వన్నె చిన్నెలు పొగడి వాడిపోయెను మనసు
ఎన్నాళ్ళు బిలుతురా చిన్ని గోపాలా!

## నే వలస బోదు

నే వలస బోదురా నిను విడిచి యెటకైన
ఈపొరు నీతోడ నింక బడలేనురా
నేవలసబోదురా నిను విడిచి యెటకైన

నిను బిలువ బలుకవూ నిలిచి మాటాడవూ
చేజాచి బిలువంగ చెంత జేరగరావు
నను ముట్టవెందుకుర! నా స్వామి గావటర!

నే వలస బోదురా నిను విడిచి యెటకైన
ఈపొరు నీతోడ నింక బడలేనురా

మురిపెముల జూపవుగ మోము నట్టుద్రిప్పెదవు
కసరికొని బోయెదవు కారణమదేమొగద
ఇల్లాలి గానటర! ఇంత కోపమదేల!

నే వలసబోదురా నిను విడిచి యెటకైన
ఈపొరు నీతోడ నింక బడలేనురా

ఈ కాపురము నేను ఇంక జేయగలేను
ఏపల్లెకో వేగ ఏబోదు వలసకై
అపుడు నీకే దెలియు నరయువా రెవరనుచు

నేవలస పోదురా నిను విడిచి యెటకైన
ఈపొరు నీదోడ నింక బడలేనురా
నే వలస పోదురా నిను విడిచి యెటకైన

## మంచి శకునము

మంచి శకునము నేడు మదిని దోచెను చెలియ
నాస్వామి వచ్చునో నాయింటికీ నాడు
మంచి శకునము నేడు మదిని దోచినదీ!

మందారములు పూచె మాలతీలత పూగె
చిలుక గోరింక లవె చెట్టుపై వ్రాలినవి
కువకువల ధ్వనులతో గువ్వజంటలు గూడె

మంచిశకునము నేడు మదిని దోచెను చెలియ
నాస్వామి వచ్చునో నాయింటికీ నాడు

సిందూరములు విరిసె చెన్నుగను తూర్పుదెస
ఆకాశమంతటను ఆవరించెను కాంతి
నీలిమబ్బులయందు నిలిచె బంగరు తళుకు

మంచిశకునము నేడు మదికిదోచెను చెలియ
నాస్వామి వచ్చునో నాయింటికీ నాడు

అరవిందములవంటి యెలరు పదములను
చిన్నారి నడకలను జిలునగవు చిందుచును
నాస్వామి వచ్చునని నామదికి దోచెనే

మంచిశకునము నేడు మదికి దోచెను చెలియ
నాస్వామి వచ్చునో నా యింటికీ నాడు
మంచిశకునము నేడు మదికి దోచినదీ!

## అంత రూపమువాని

అంత రూపమువాని అన్ని సొగసులవాని
ఇంచిన్ని కన్నులను నెటుల గందునె సఖియా!
అంత రూపమువాని అన్ని సొగసులవాని

అణువణువు తోణి కోటి ఆదిపురుషుడె వాడు
భువిదివిని వెలిగేటి పూర్ణ పురుషుడు గదవె
సృష్టి స్థితి లయములకు చేష్టగలవాని నెటు!

అంత రూపమువాని అన్ని సొగసులవాని
ఇంచిన్ని కన్నులను నెటుల గందునె సఖియా!

నీలమేఘమువంటి నిండు సొగసుల వాని
మురళి నూదుచు నాడు ముద్దుమోము గలాని
నేత్రపర్వము జేయు నెమలి పింఛమువాని

అంత రూపమువాని అన్ని సొగసులవాని
ఇంచిన్ని కన్నులను నెటుల జూతునె సఖియ

అఖిల వ్యాపకు డతడు అందాల రాశిగదె
నా మనసు దోచినా నవనీత చోరుడే
నా యెదుట నిలుచునా! నాతోడ బలుకునా!

అంత రూపమువాని అన్ని సొగసులవాని
ఇంచిన్ని కన్నులను నెటుల జూతునె సఖియ
అంత రూపమువాని అన్ని సొగసులవాని

## ఇటనుండుమని దెలిపి

ఇటనుండుమని దెలిపి యెటు వెడలిపోతివో!
ఎటు మొగము ద్రిప్పి నే నెదురుజూతును స్వామి!
ఇటనుండుమని దెలిపి యెటు వెడలిపోతివో!

ఈపూల వనములో ఈపొగడ తరుక్రింద
నను వేచియుండుమని నమ్మబలికితివి గద!
ఎటు పోతివో గాని యిటు రావదేలనో!

ఇటనుండుమని దెలిపి యెటు వెడలిపోతివో
ఎటు మొగము ద్రిప్పి నే నెదురుజూతును స్వామి!

ఏ దెసను జూచినను ఎచటెచట గనుగొనిన
అటనుండి వెడలినా యావార్త జెవినిండు
నిలకడగ నొకచోట నిలుతువని వినలేదు

ఇటనుండుమని దెలిపి యెటు వెడలిపోతివో
ఎటు మొగము ద్రిప్పి నే నెదురుజూతును స్వామి!

నీవుండుమనిన యీ నీడలో నిలుచుండు
అన్ని వైపుల జూతు అందాల నాస్వామి!
నీవె నా దరికొచ్చి నిలిచి పలుకగవలయు!

ఇట నుండుమని దెలిపి యెటు వెడలిపోతివో
ఎటు మొగము ద్రిప్పి నే నెదురుజూతును స్వామి!
ఇటనుండుమని దెలిపి యెటు వెడలిపోతివో!

# హారతిగ నే వెలిగి

హారతిగ నే వెలిగి యారిబోవుదునా!
స్వామి కైంకర్యముగ సమసిపోవుదునా!
హారతిగ నే వెలిగి యారిబోవుదునా!

అందముగ పళ్ళెమున
అలరు వెలుగులు చింది
సుందరాంగుని యెదుట సుడులు దిరుగుదునా!

హారతిగ నే వెలిగి యారిబోవుదునా!
స్వామి కైంకర్యముగ సమసిపోవుదునా

పసుపు కుంకుమలతో
వరగ నేస్తము గలిపి
పరిమళము జిందుచును పవనమున గలియుదున!

హారతిగ నే వెలిగి యారిబోవుదునా!
స్వామి కైంకర్యముగ సమసిబోవుదునా!

స్వామి హృదయము జేరి
స్వామిలో నైక్యమయి
మరల పుట్టుక లేక మాయమై పోవుదున!

హారతిగ నే వెలిగి యారిబోవుదునా!
స్వామి కైంకర్యముగ సమసిపోవుదునా!
హారతిగ నే వెలిగి యారిబోవుదునా!

# ఆ సుఖము లెవరికివి

ఆ సుఖము లెవరికిని అందవే సఖియా!
ముద్దుకృష్ణునితోడ ముద్దు ముచ్చటలంద!
ఆ సుఖము లెవరికిని అందవే సఖియా!

మురిపెముగ కృష్ణుడట
మురళి నూదుచు నుండ
సద్దు జేయక నేను సరసనాట్యము జేతు!

ఆ సుఖము లెవరికిని అందవే సఖియా!
ముద్దు కృష్ణునితోడ ముద్దు ముచ్చట లంద!

నా యెదుట కూర్చుండి
నను మోహమున దేల్చి
నా నుదుట కుంకుమను నర్మముగ దిద్దునే

ఆ సుఖము లెవరికిని అందవే సఖియా!
ముద్దు కృష్ణునితోడ ముద్దు ముచ్చట లంద!

మాల నే మెడవేయ
మాల నా మెడవేయు
ఒక మాలతో మేము నుయ్యాల లూగుదుము!

ఆ సుఖము లెవరికిని అందవే సఖియా!
ముద్దుకృష్ణునితోడ ముద్దు ముచ్చట లంద!
ఆ సుఖము లెవరికిని అందవే సఖియా!

# ఆకొమ్మ చాటునా

ఆ కొమ్మ చాటునా ఆతడుండెనేమో!
ఆతడేనని నాదు ఆత్మ ఘోషించూ!

చివురు పూవులమధ్య చిత్రముగ గూర్చుండి
కుహూ కుహూ ధ్వనులతో గుప్తముగఁ బాడునది
ఆ కొమ్మ చాటునా యతడుండెనేమో!
ఆతడేనని నాదు ఆత్మ ఘోషించూ!

ఆ కొమ్మ చాటునా ఆతడుండెనేమో!
ఆతడేనని నాదు ఆత్మ ఘోషించూ!

నింగి నీలాకాశ నీలి మబ్బుల చివఱి
బంగారు తళుకులను ప్రక్కనుండెడివాడు!
ఆ మబ్బుచాటునా అతడుండెనేమో!
ఆతడేనని నాదు ఆత్మ ఘోషించూ!

ఆ కొమ్మ చాటునా ఆతడుండెనేమో!
ఆతడేనని నాదు ఆత్మ ఘోషించూ

నా హృదయ కుహారమున నవభావములు రేపి
నవగీతములు పాడి నాట్య మాడెడివాడు!
ఆ మనసు చాటునా అతడుండెనేమో!
ఆతడేనని నాదు ఆత్మ ఘోషించూ!

ఆ కొమ్మ చాటునా ఆతడుండెనేమో!
ఆతడేనని నాదు ఆత్మ ఘోషించూ!

# ఎన్నాళ్ళు ఇటుల నను

ఎన్నాళ్ళు ఇటుల నను నీసడించెదు స్వామి!
ఒక్కటొక్కటిగ రోజు లోరుస లెక్కింవనుర!

కలహావు జూపవుగ కలిసి మాటాడవుగ
నీ వేద నేమిటని నిలిచి పలుకగరావు

ఎన్నాళ్ళు ఇటుల నను నీసడించెదు స్వామి!
ఒక్కటొక్కటిగ రోజు లోరుస లెక్కింవనుర?

నేడో రేపొత్తువని నింగి జూచుచునుంటి
ఆశలన్ని మాసె యడియాశ లెదురాయె!

ఎన్నాళ్ళు ఇటుల నను నీసడించెదు స్వామి!
ఒక్కటొక్కటిగ రోజు లోరుస లెక్కింవనుర!

విరివా గీతికలతో విలపించు నామదిని
స్వాగీతం గాడి స్వీకరింవవదేల!

ఎన్నాళ్ళు ఇటుల నను నీసడించెదు స్వామి!
ఒక్కటొక్కటిగ రోజు లోరుస లెక్కింవనుర!

అంజలొగ్గితి నీకు ఆదుకోను మా స్వామి!
నీవు లేని క్షణము నిలిచి బ్రదుకగ లేను!

ఎన్నాళ్ళు ఇటుల నను నీసడించెదు స్వామి!
ఒక్కటొక్కటిగ రోజు లోరుస లెక్కింవనుర!



ఆనంద

# తానచట నుందునని

తానచట నుందునని తాబలికె స్వామీ!
తనకు నది నిలయమని తానె వివరించె!
తానచట నుందునని తాబలికె స్వామీ!

పూరి గుడిసెల జారి దూరి లోపల జొచ్చు
బాలభానుని లేత బంగారు కిరణముల
పేదసాదల జీర్ణ శిథిలవాసములందు!

తానచట నుందునని తాబలికె స్వామీ
తనకు నది నిలయమని తానె వివరించె!

ఆకలిని వేదనను నల్లాడు ఆర్తులను
పీడనకు గురియైన పేద సాదల తోణుకు
కన్నీటి భాష్పములా కాల్వలగు చోటులను!

తానచట నుందునని తాబలికె స్వామీ!
తనకు నది నిలయమని తానె వివరించె!

ఆరిపోయెడి దీప మార్తనాదమునందు
శిథిలమై పోయినా జీర్ణ మందిరమందు
మంచి తనమును గలుగు మానవుని మనసులో

తానచట నుందునని తాబలికె స్వామీ
తనకు నది నిలయమని తానె వివరించె
తానచ నుందునని తాబలికె స్వామీ!

## అంజలితో నే నతని

అంజలితో నేనతని యాట గట్టించితిని!
చెన్నుగా నెవరైన జేసిరే యిటులా!
చెన్నుగా నెవరైన జేసిరే యిటులా!

కోటి పూవులు దెచ్చి
కొలువలేదే నేను
వేల దీపాలను వెలిగించనే లేదు!

అంజలితో నేనతని యాట గట్టించితిని!
చెన్నుగా నెవరైన జేసిరే యిటులా!

పాట పాడగ లేదు!
మాట లేదుగ వీణ!
తీర్థ స్థలముల నన్ని తిరుగలేదే నేను!

అంజలితో నేనతని యాటగట్టించితిని!
చెన్నుగా నెవరైన జేసిరే యిటులా!

మనసు తిన్నగ జేసి
మానముగ నంజలితో
ఆత్మ నర్పించి నేనతని నిలిపితి నెదుట!

అంజలితో నేనతని యాట గట్టించితిని!
చెన్నుగా నెవరైన జేసిరే యిటులా!
చెన్నుగా నెవరైన జేసిరే యిటులా!

# ఒంటరిగ నే బోదు

ఒంటరిగ నేబోదు జంట నా కేవ రోలదు!
స్వామి నేకాంతముగ సరసరీతిని గొలుతు!
ఒంటరిగ నేబోదు జంట నా కేవ రోలదు!

వండ్లు పూవ్వులతోడ
వట్టు చీరెలతోడ
ఆడంబరములతో నలరి నే బోనూ!

ఒంటరిగ నేబోదు జంట నా కేవరోలదు!
స్వామి నేకాంతముగ సరసరీతిని గొలుతు!

మేళ తాళములతో
మేల్మి బంగరు నగల
దాసదాసీలతో దర్పముగ నేబోను!

ఒంటరిగ నేబోదు జంట నా కేవరోలదు!
స్వామి నేకాంతముగ సరసరీతిని గొలుతు!

ఎవరు లేనీ చోట
ఏకాంత దేశమున
అంజలితో నేబోయి ఆత్మ నర్పించెదను!

ఒంటరిగ నేబోదు జంట నా కేవరోలదు!
స్వామి నేకాంతముగ సరసరీతిని గొలుతు!
ఒంటరిగ నేబోదు జంట నా కేవరోలదు!

## చూడవే నా విభుడు

చూడవే నా విభుడు జూడ జక్కనివాడు
నామనసు దోచినా నల్ల నల్లనివాడు
చూడవే నా విభుడు జూడ జక్కనివాడు!

నిండు చందురువంటి నెమ్మొగము గలవాడు
కలువ పూవులవంటి కన్నుగవ గలవాడు!
ఇట్టి సొగసులు చెలియ! ఎచ్చటైన గంటివా!

చూడవే నా విభుడు జూడ జక్కనివాడు
నామనసు దోచినా నల్లనల్లనివాడు!

నెమలి పింఛముతోడ నెఱులు అల్లల్లాడ
వైజయంతిని వ్రాదిని వాలుగా వేసికొని
మురళి చేత ధరించి ముద్దుగా నూదేటి!

చూడవే నావిభుడు జూడ జక్కని వాడు!
నామనసు దోచినా నల్లనల్లని వాడు!

కొంటె చూపులతోడ కొసరు బిఱునగవుతో
ఆనంద మంగళము నంతటను జిందుచును
నాకేసి జూచేటి నాస్వామి చిత్రమిది!

చూడవే నావిభుడు జూడ జక్కనివాడు!
నా మనసు దోచినా నల్లనల్లనివాడు!
చూడవే నావిభుడు చూడ జక్కనివాడు!

# వసిపాప నవ్వులో

వసిపాప నవ్వులో పాల బుగ్గలయందు
'ఏనుంటి' నంటివీ ఏమి కారణమో
వసిపాప నవ్వులో పాలబుగ్గల యందు

బీర పువ్వులవంటి మెఱయు కన్నులతోడ
మాట పలుకూలేక మధుర స్వప్నములలో
తేలియాడుచు నవ్వు తీపికారణమో!

వసిపాప నవ్వులో పాల బుగ్గలయందు
'ఏనుంటి' నంటివీ ఏమి కారణమో!

తల్లిఒడిలో నుండి తరళ వీక్షణములతో
పాల బుగ్గలయందు పరగ ముద్దులు గొనుచు
ఆనందమును బొంది యలరు కారణమో!

పసిపాప నవ్వులో పాలబుగ్గల యందు
'ఏనుంటి' నంటివీ ఏమి కారణమో!

పసిపాప నవ్వులో పరమహంసల శాంతి
పాలబుగ్గల యందు పరమ సౌందర్యమూ
అందుకే నీవుంటివని దెలిసి కొంటిగద!

పసిపాప నవ్వులో పాల బుగ్గ యందు
'ఏనుంటి' నంటివీ ఏమి కారణమో!
వసిపాప నవ్వులో పాల బుగ్గలయందు!

# పూల పడవలో నేను

పూలపడవలో నేను బోవుచుంటినే! సఖి!
పూలపడవలో నేను బోవుచుంటినే!
నానాథు జాడకై
నానాథు పొందుకై
పూలపడవలో నేను బోవుచుంటినే! సఖి!
పూలపడవలో నేను బోవుచుంటినే!

తీరములను గనుగొందును
తీర్థములను వెదకెదనూ
నానాథుని జాడ లచట
నాతి! వినుము గనుగొందును .. పూల

బంగరు దీవులలోపల
వరగ నిసుక తిన్నెలపై
విరబూసిన వెన్నెలలో
విహరింతును అతని కొఱకు .. పూల

అవనియంత చుట్టియున్న
అంబుధులను శోధింతును
అలలకు నే నెచ్చెలినై
అన్ని దిశల నందుకొందు! ... పూల

నాథులేని నా యాత్రకు
నయముగ తుది మొదలు లేదు
ఆటుపోటు లన్ని గడిచి
అందుకొందు పూల సెజ్జ! ... పూల

## చందురుణ్ణి జూచి

చందురుణ్ణి జూచి చకితనై పోదునే
చెందురునిలో మచ్చ చెలియ తాననే!
చందురుణ్ణిజూచి చకితనై పోదునే!

పిండారబోసినా వండు వెన్నెలయందు
సఖియ! మాధవుగూడి సంచరించితినే!
అందుకే యీపూలుకు సలరు చంద్రుని జూచి!

చందురుణ్ణిజూచి చకితనై పోదునే
చెందురునిలో మచ్చ చెలియ తాననే!

పడవలో విరహపురము పయనమైనపుడు నే
చెందురునిలో మచ్చ చేరియుడిగితినీ!
మచ్చ తానని బలికె మధురభాషణముతో

చందురుణ్ణి జూచి చకితనై పోదునే
చెందురునిలో మచ్చ చెలియ తాననే!

ఇసుకతిన్నెలపైని యేకాంతముగ జేర
మచ్చలో స్వామినీ మర్మముగ గనుచుందు
వెన్నెలను నవ్వులుగ వినుచుందు మాధవుని

చందురుణ్ణి జూచి చకితనై పోదునే
చెందురునిలో మచ్చ చెలియ తాననే!
చందురుణ్ణి జూచి చకితనై పోదునే!

# అందాల నా స్వామి!

అందాల నాస్వామి! ఆటలాడకురా!
చందముగ నాతోడ సరసమాడుమురా!
అందాల నా స్వామి ఆటలాడకురా!

వ్రేత బాలురతోడ
వెడలకుము నెటకైన
అల్లరీ పనులనూ అలరి శేయకుమా!

అందాల నాస్వామి! ఆటలాడకురా!
చందముగ నాతోడ సరసమాడుమురా!

గోపకాంతలూ నిన్ను
కోరి వరియించెదరు
నా చెంతనే యుండి నన్ను బులకింపుమా!

అందాల నా స్వామి! ఆటలాడకురా!
చందముగ నాతోడ సరసమాడుమురా!

నా హృదయమున నుండి
నవనీతమును దినుచు
ఆనంద వారాసి నణగిపోవగ జేయి!

అందాల నాస్వామి ఆటలాడకురా!
చందముగ నాతోడ సరసమాడుమురా!
అందాల నాస్వామి! ఆటలాడకురా!

# నాస్వామి జాడలను

నా స్వామి జాడలను నాతి! గనుగొంటివా!
కోటి వెలుగులతోడ గూడి యెదురాయెనా!

నీలిమేఘపు ఛాయ బాలసూర్యుని ప్రభలు
పట్టుపీతాంబరము పై దాల్చెనా చెలియ!

నాస్వామి జాడలను నాతి! గనుగొంటివా!
కోటి వెలుగులతోడఁ గూడి యెదురాయెనా!

నా శోక మెఱిగించి నా బాధ దెలిపితివ!
నీవు లేనిది క్షణము నిలువలేదంటివా!

నా స్వామి జాడలను నాతి! గనుగొంటివా!
కోటి వెలుగుల తోడఁ గూడి యెదురాయెనా!

తా వత్తు నని బలికి తలచి నన్నడిగెనా!
తనుగూడ నాకొఱకు తపియించుచుండెనా!

నాస్వామి జాడలను నాతి! గనుగొంటివా!
కోటి వెలుగులతోడఁ గూడి యెదురాయెనా!

కన్నీటి జాలులతో కలతబడుకాయె చెలి!
కాంతుడొచ్చున గలియ! గలకోర్కె నీడేర్పఁ!

నాస్వామి జాడలను నాతి! గనుగొంటివా!
కోటి వెలుగులతోడఁ గూడి యెదురాయెనా!

# విప్పి జెప్పగలేనురా

విప్పి జెప్పగ లేనురా! నాస్వామి!
వివరింప సిగ్గవుతురా! నా స్వామి!
వివరింప సిగ్గవునురా!

భువనమోహనమునౌ మురళిగానము వినుచు
ముఖకమలమును నీదు ముద్దాడ కాంక్షరా!

విప్పి జెప్పగ లేనురా! నాస్వామి!
వివరింప సిగ్గవునురా!

రాసక్రీడలయందు రమణి రాధికనునై
నీ కరస్పర్శలను నిండార కాంక్షరా!

విప్పి జెప్పగ లేనురా! నాస్వామి!
వివరింప సిగ్గవునురా!

కడిమి నీడల నిలిచి గలహూవు జూచుచును
కనుల నీరొలుకుచును గలసిపోవగ కోర్కె!

విప్పి జెప్పగలేనురా! నా స్వామి!
వివరింప సిగ్గవునురా!

నీ చరణములజేరి నిండారు కంఠమున
నా గీతికను బాడ నామనము కోర్కెరా!

విప్పి జెప్పగలేనురా! నా స్వామి!
వివరింప సిగ్గవునురా!



ఆనంద

## నిండైన భక్తితో

నిండైన భక్తితో నీకు వందనమోయి
అందుకోను మా స్వామి అతివ ప్రార్థనమూ
నిండైనభక్తితో నీకు వందనమోయి!

మాటలను పాటలను మఱి వేడుకొంటినీ
వీణమీటితి విమల గీతముల బాడితిని
నాట్యమాడితి నెన్నో నటనలను సలిపితిని

నిండైనభక్తితో నీకు వందనమోయి
అందుకోను మా స్వామి! అతివ ప్రార్థనమూ

భృకుటి నిలిపితి నెన్నో పూజలను జేసితిని
ఏనాటిబంధమో ఇటు లెన్ని దినములో
నిను గలియుటూహా మఱి నిజమేన! కలయేన!

నిండైన భక్తితో నీకు వందనమోయి
అందుకోనుమా స్వామి అతివ ప్రార్థనమూ

నిను మఱచిపోదలతు నను మఱచిపోనీవు
నీవవలె వెన్నాడి నిలువనీయవు స్మృతిని
కనుల కడ్డము నిలిచి కాంచనీయవు జగము

నిండైన భక్తితో నీకు వందనమోయి
అందుకోనుమా స్వామి అతివ ప్రార్థనమూ
నిండైన భక్తితో నీకు వందనమోయి

## నే దీపమై తోణికి

నే దీపమై తోణికి నింగి వెలుగుదునా!
స్వామి దారులకు నే స్వాగతం బిత్తునా!

తారలలో తారగా తన్మయము నొందుదున!
చంద్రకాంతుల తడిసి సరిముత్తె మగుదునా!

నే దీపమై తోణికి నింగివెలుగుదునా!
స్వామిదారులకు నే స్వాగతం బిత్తునా!

నాథు రాకను దెలిసి నవకాంతు లొలికించి
భువి మార్గమును జూపి పూజ సలుపుదునా!

నే దీపమై తోణికి నింగి వెలుగుదునా!
స్వామిదారులకు నే స్వాగతం బిత్తునా!

నా స్వర్ణ కాంతులను నా స్వామి పదములకు
నీరాజనం బిచ్చి నీటు గులుకుదునా!

నే దీపమై తోణికి నింగి వెలుగుదునా!
స్వామి దారులకు నే స్వాగతం బిత్తునా!

ఆత్మార్పణము జేసి యందుకొమ్మని దెలిపి
మటుమాయమైపోయి మదిని జేరుదునా!

నే దీపమై తోణికి నింగి వెలుగుదునా!
స్వామి దారులకు నే స్వాగతం బొసగుదున!

# ఈబంధ మదెందుకనో

ఈబంధ మదెందుకనో! ఈప్రణయ మదెందుకనో!
కనిపించని నీకొఱకై కలవరించు టెందుకనో!

మ్రానుచుట్టు లతవలె నిను
మఱిగి విడువ నెందుకనో
తీగె మీటి పాడుచు నే
తిరిగి జూడ నెందుకనో!

ఈబంధ మదెందుకనో! ఈప్రణయ మదెందుకనో!
కనిపించని నీకొఱకై కలవరించు టెందుకనో!

ముత్తెములో దార మటుల
ముడివెట్టిరి యెవరో కద
చంద్రికలో చల్లదనవు
చలన మటుల గుది గ్రుచ్చిరి!

ఈబంధ మదెందుకనో! ఈప్రణయ మదెందుకనో!
కనిపించని నీకొఱకై కలవరించు టెందుకనో!

పాలముంచు నీట ముంచు
పాలబడితి నీవె దిక్కు
కలవో లేవో గాని స్వామి
కలత బ్రదుకు గాథ నైతి!

ఈబంధ మదెందుకనో! ఈప్రణయ మదెందుకనో!
కనిపించని నీకొఱకై కలవరించు టెందుకనో!

## ఆపలేనే చెలియా!

ఆపలేనే చెలియ ఓపలేనే సఖియ
ఈ కోకిలల తోడి నింక నేగగ లేను
ఆపలేనే చెలియ ఓపలేనే సఖియ

మావి చాటున జేరి మధురముగ బాడుచును
కుహూకుహూ ధ్వనులతో గుండె లవియగ జేయు
నా స్వామి గీతములు నాదు స్మృతులకు దెచ్చు

ఆపలేనే చెలియ ఓపలేనే సఖియ
ఈ కోకిలలతోడి నింక నేగగలేను!

నాముంగిటికి వచ్చి నవనాట్య భంగిమముల
నటనజేయుగ జూచి నాగుండె జలువగును
నా స్వామిరూపమును నాదు స్మృతులకు దెచ్చు

ఆపలేనే చెలియ ఓపలేనే సఖియ
ఈ కోకిలలతోడి నింక నేగగ లేను

మావి కొమ్మలులేని మైదానమున నుందు
చివురు పూవులులేని చిట్టడవి నేనుందు
కోరికల వెలిగించు కోకిలకు దూరముగ

ఆపలేనే చెలియ ఓపలేనే సఖియ
ఈ కోకిలలతోడి నింక నేగగలేను
ఆపలేనే చెలియ ఓపలేనే సఖియ

# మా యింటి వెనుక

మా యింటి వెనుక నొక మల్లెపూ పొదరుంది
మాపటికి నే నొత్తు మఱచిపోకుము స్వామి
మా యింటి వెనుక నొక మల్లెపూ పొందరుంది

తెల్లనీ వెన్నెలల తెలి చీరలను గట్టి
మల్లెపూవులు ముడిచి మంచిగంధము నలది
అభిసారికను వోలె నలరివత్తును స్వామి

మా యింటి వెనుక నొక మల్లెపూ పొదరుంది
మాపటికి నే నొత్తు మఱచి పోకుము స్వామి

ఎవ్వ రచటకు రారు యేకాంత దేశమది
నీవు నేనే దవ్వ నిఖిల మట శాంతముర
నీ చక్కదనములను నిలిచి గనుగొందు నట!

మా ఇంటి వెనుక నొక మల్లెపూ పొదరుంది
మాపటికి నే వత్తు మఱచిపోకుము స్వామి!

మల్లెపూ పొదరింట మాలతీ లతలతో
నిన్ను బందీ జేసి నిను కౌగలింతురా!
అపుడేమి జేతువో అదిజూత మనసురా

మా యింటి వెనుక నొక మల్లెపూ పొదరుంది
మాపటికి నే నొత్తు మఱచిపోకుమురా
మా యింటి వెనుక నొక మల్లెపూ పొదరుంది!

# ఏలరా గోపాల?

ఏలరా గోపాల! ఇంత నిర్దయ నీకు!
కనిపింప వేమిరా! కనులకింపుగ వచ్చి!
ఏలరా గోపాలా! ఇంత నిర్దయ నీకు!

ఎటదాగినావో నీ విటురావ దేమిరా!
కరుణింపుమని నీకు కబురులెన్నంపితిని!
కోపమెందుకు నింత తాపమెందుకు స్వామి?

ఏలరా గోపాల! ఇంత నిర్దయ నీకు!
కనిపింపవేమిరా కనులకింపుగ వచ్చి!

రాధనూ నే గాను రవల గోపిక గాను
రాసక్రీడల నిలువు రమణి నే గాను సుమా
నీ వెంట గూడ కలిసి నిలిచినా దాసినీ

ఏలరా గోపాల! ఇంత నిర్దయ నీకు!
కనిపింప వేమిరా కనులకింపుగ వచ్చి!

దిక్కు నీవేయనుచు దీనముగ బలికితిని
అపురాలనయ్యంచు యాచించి నే వేడితిని
నిజమూసి నా 'రవ'ను నీ జ్యోతి గలుపుకొనుమా

ఏలరా గోపాల! ఇంత నిర్దయ నీకు!
కనిపింప వేమిరా కనులకింపుగ వచ్చి!
ఏలరా గోపాల! ఇంత నిర్దయ నీకు!

# మాటలు పలుకలేను!

మాటలు పలుక లేను!
మదిలో - వేదన దెలుపలేను!
కడలి తరగలా హృదిలో లేచే
కాంక్షను దెలుపలేను! ...మాటలు

నా కన్నులలో నీ వుండాలని
నీ కన్నులలో నే నుండాలని
దివ్య సీమలను విహరించాలని
తీయని కోరిక నీకు దెలుపగా ...మాటలు

పున్నమి వెన్నెల పూల పడవలో
సన్నగ నే నోక గీతి పాడగా
మధుర స్వనములను లయను గలుపుచును
మంజుల మురళిని మ్రోగింపాలని ...మాటలు

నీవే నేనై నేనే నీవై
నిత్యము విరిసే సంధ్య వెలుగులా
కాంతులు జిమ్ముచు కమ్మని దారుల
కాల చక్రమున బయనించాలని ...మాటలు

మాటలు పలుకలేను
మదిలో వేదన దెలుపలేను
కడలి తరగలా హృదిలో లేచే
కాంక్షను దెలుప లేను

# చిటికెనేలును బట్ట

చిటికెనేలును బట్ట శీఘ్రముగ రారా
సప్తపదులను వేసి సరగునా జేకొనుము
చిటికెనేలును బట్ట శీఘ్రముగ రారా

వరమాల జేబట్టి వరియింపగా నిన్ను
ఎదురు తెన్నులజూచి వేసారుచుంటి నిదె
నా ముద్దు చెల్లించి నా కరము చేబట్టు

చిటికెనేలును బట్ట శీఘ్రముగ రారా
సప్తపదులను వేసి సరగునా జేకొనుము

చిన్న నాటన నిన్ను చిత్తమున వరియించి
పతి యనుచు పతి యనుచు సర్వ మీవేయంటి
తనువు పులకలు గలుగ తలబ్రాలు బోయరా!

చిటికెనేలును బట్ట శీఘ్రముగ రారా
సప్తపదులను వేసి సరగునా జేకొనుము

ఏకాంత దేశమున విరువురము జతగూడి
ప్రణయగీతము బాడి పరవశము జెందుచును
అణువణువు శిథిలమై నాత్మ నర్పించెదను

చిటికెనేలును బట్ట శీఘ్రముగ రారా
సప్తపదులను వేసి సరగునా జేకొనుము!
చిటికెనేలును బట్ట శీఘ్రముగ రారా!

# స్వామిని గొంటిని

స్వామిని గొంటిని నే వెలబోసి
సఖియ గనుగొనవె లాభ నష్టములు

ఉన్న నిధుల నన్నింటిని బోసి
వన్నెల స్వామిని చేబట్టితిని

స్వామిని గొంటిని నే వెలబోసి
సఖియ గనుగొనవె లాభనష్టములు

మోహన మురళీ స్వనముల కొరకై
ముద్దుమోము కాంతుల గనుగొనుటకు
ఉన్నదంత నే నర్పించితినే
చిన్నగ దాసిగ నే మారితినే ...స్వామిని

సర్వ ధనములను ధారవోసితిని
సర్వకోరికల నే త్యజియించితి
ఇన్ని బోసి నే కొన్న స్వామి ఇదె
సన్నగ నడుగవె నేనవరినో యని ...స్వామిని

తనదు నాజ్ఞలను నే తలదాల్చెద
తన కనుసన్నల నే మెలగుదునే
అతని భావముల ననుసరించెదను
అతని చరణముల నైక్యమయ్యెదను ...స్వామిని

## వికసించిన దేదో ఒక

వినిపించిన దేదో ఒక రాగం
వికసించిన దేదో ఒకభావం
నామదిలో ఏదో ఒక
నవ కుసుమం పరిమళించ
వినిపించిన దేదో ఒక రాగం
వికసించిన దేదో ఒక భావం ...వినిపించిన

ఏ జన్మల నాటిదో యీరాగం
ఏ యుగాల క్రిందటిదో యీ భావం
మూగవడిన హృదయవీణ
మ్రోవసాగె మధుర ధ్వనులు ...వినిపించిన

ఈ స్పందన యెందుకో నాహృదిలో
ఈ తరగలు యెందుకో నామదిలో
మాటుపడిన మరుగువడిన
మమత తేవో కదలసాగె ...వినిపించిన

ఇన్నాళ్ళుగ నే వెదకిన ఆరాగం
ఇన్నాళ్ళుగ నేదలచిన ఆ భావం
మిలమిలలై తళతళలై
మెఱయుసాగె కనులముందు ...వినిపించిన

ఏవేవో అజ్ఞాతపు స్మృతులతో
ఏవేవో చిరకాలపు పులకలతో
నాహృదయం పల్లవించ
నవప్రభాత కాంతులతో! ...వినిపించిన

# ఇంద్రధనుసుకు పోలె

ఇంద్రధనుసుకు పోలె చంద్రబింబము పోలె
వన్నె కృష్ణునికొలకు వన్నెలిటు విరిసెనే!
ఇంద్రధనుసుకు పోలె చంద్రబింబము పోలె

సఖియా! కృష్ణునిగూడి సరస గీతము బాడ
సప్త స్వరములతోడి సరిగమల నేర్చితిని!
అలరి నా రాగముల నానంద మొందునా?

ఇంద్రధనుసుకు పోలె చంద్రబింబము పోలె
వన్నె కృష్ణుని కొలకు వన్నెలిటు విరిసెనే!

మురళి కృష్ణుని జేరి ముద్దు నాట్యము సేయ
వన మయూరిని జేరి వగలు నేర్చితినీ!
నా నాట్యమును జూచి నా స్వామి మెచ్చునా?

ఇంద్రధనుసుకు పోలె చంద్రబింబము పోలె
వన్నె కృష్ణుని కొలకు వన్నెలిటు విరిసెనే!

పాలు పెరుగులు జున్ను పళ్ళెరములో నుంచి
నిలిచితిని స్వామికై నిండు వలపులు చింద!
నను స్వీకరించునా? నా మనసుతో గూడ!

ఇంద్రధనుసుకు పోలె చంద్రబింబము పోలె
వన్నె కృష్ణుని కొలకు వన్నెలిటు విరిసెనే!
ఇంద్ర ధనుసుకు పోలె చంద్రబింబము పోలె

## నాచిన్ని కృష్ణుడా

నా చిన్ని కృష్ణుడూ నడయాడునపుడూ
ఎన్నెన్ని యూహాలో ఎన్ని కథలమ్మా!
ఎన్నెన్ని యూహాలో ఎన్ని కథలమ్మా!

నేల బ్రాకెడు కృష్ణు నే స్వప్న నే జూడగా
ఎన్నెన్నో పూవులను ఎదుట బెట్టితినీ
మల్లెపూవులు ముట్టె మది మురియునమ్మా!

నాచిన్ని కృష్ణుడూ నడయాడునపుడూ
ఎన్నెన్ని యూహాలో ఎన్ని కథలమ్మా
నాచిన్ని కృష్ణుడూ నడయాడునపుడూ

తప్పటడుగులు వేయు తరుణమున నే నపుడు
ఎన్నెన్ని వస్తువుల నెదుట నుంచితినీ
మంచి గంధము ముట్టె మాటి నవ్వేనమ్మా!

నాచిన్ని కృష్ణుడూ నడయాడునపుడూ
ఎన్నెన్ని యూహాలో ఎన్ని కథలమ్మా

నడయాడు కృష్ణుడూ నాటి! పాల్పెరుగులను
భక్షింప జూచి నే శిక్షింప గోరగా
నను కౌగలించుకొని నవ్వించునమ్మా

నాచిన్ని కృష్ణుడూ నడయాడు నపుడూ
ఎన్నెన్ని యూహాలో — ఎన్ని కథలమ్మా
ఎన్నెన్ని యూహాలో ఎన్ని కథలమ్మా!

# నీ చల్లని హృదయం

నీ చల్లని హృదయంలో - చోటివ్వు!
నీ తియ్యని స్నేహంలో - తావివ్వు!

మధుర మురళి మంజుల గానములో
మై మఱచే నీ వెలుగివ్వు

నీ చల్లని హృదయంలో – చోటివ్వు!
నీ తియ్యని స్నేహంలో – తావివ్వు ...నీ చల్లని

మధువులు కురిసే మమతలు విరిసే
మకరందం కంటే తియ్యని
నీ రాగంలో చోటివ్వు!
నీ గీతంలో తావివ్వు! ...నీ చల్లని

తర తరాలుగా యుగ యుగాలుగా
తరలి వచ్చినా మన బంధం
నీ సొగసులలో - చోటివ్వు!
నీ అడుగులలో - తావివ్వు! ...నీ చల్లని

ఎన్నో జన్మల మన దాంపత్యం
చిన్నగ వచ్చిన యీ స్నేహం
నీ అడుగులలో - చోటివ్వు!
నీ జాడలలో - తావివ్వు ...నీ చల్లని

# పూవు పూవు పేర్చి

పూవు పూవు పేర్చి నీకు మాలగట్టితి!
పూజ కొఱకు నీదు దారి వేచి యుంటిని!

మల్లెపూలు సన్నజాజి మధువు లొలుకగా
మనసుదీర దండగట్టి మరులు కొంటిని
కన్నెపిల్ల నోయి స్వామి కనికరింపరా
వన్నె లొలుక నన్ను నీదు హృదిని జేర్పరా

పూవు పూవు పేర్చి నీకు మాలగట్టితి!
పూజ కొఱకు నీదు దారి వేచి యుంటిని!

నీదు వన్నె నీదు చిన్నె నాకు నచ్చెరా
నిన్న మనసు గోరినది నిందు ప్రేమతో
పంపుచుంటి సఖియ చేత ప్రణయ లేఖను
పంతమింక చాలు నన్ను పరగ నేలరా

పూవు పూవు జేర్చి నీకు మాలగట్టితి!
పూజకొఱకు నీదు దారి వేచి యుంటిని!

ఎంతకాల మిటుల నేను ఎదురు జూతురా
కాంత వలపు దీర్ప రావ! కరుణ పొంగగా
మాల స్వీకరించి కరుణ యాలవాలమై
మధుర మురళి నూది నాదు మనసు దీర్పరా

పూవు పూవు జేర్చి నీకు మాలగట్టితి!
పూజ కొఱకు నీదు దారి వేచి యుంటిని

# రారా! నా స్వామి

రారా! నా స్వామి! మా ఇంటికీ - గోపాలబాల
రారా! నా స్వామి! మా ఇంటికి
అలరి నా పలుకు లాదరింపరా
ఆశ్రయించితిని అంజలితో నిను

దధి ఘృత మధువులు దాచి యుంచితిని
దావు కొచ్చి నను దయఁగను గొనరా
ముద్దు లొలుకు నీ మోమును జూడగ
ముంగిట నిలిచితి మోదమున రారా!

రారా నాస్వామి మాయింటికీ - గోపాలబాల
రారా నా స్వామి మా యింటికీ!

దీపమువలెనే వెలుగు చుంటి నిదె
దివితారక వలె నిలిచి యుంటినీ
కుసుమించిన నామదిలో కోరిక
కూరిమి నీవే దీర్పవలెనురా!

రారా నాస్వామి మాయింటికీ - గోపాలబాల
రారా నాస్వామి మా యింటికీ!

ఎంతకాల మిటు పంతగించెదవు?
మంత వినవు నాచింత యేమనుచు
అంత నీవనుచు నలరి మ్రొక్కితిని
వంత మాన్పి నను వలపిడిపింపుము!

రారా నాస్వామి మాయింటికీ - గోపాలబాల
రారా నాస్వామి మా యింటికీ!

# మందారం పూచింది

మందారం పూచింది - మదిలో - నా మదిలో
సిందూరం విరిసింది - హృదిలో - నా హృదిలో!

తను వంతా పులకరించి
తన్మయుణ్నై పోయాను
మనసునందు మ్రోగిందీ మధురనాదమెవరిదో!

మందారం పూచింది - మదిలో - నా మదిలో
సిందూరం విరిసింది - హృదిలో - నా హృదిలో!

పరవశుణ్నై పోయాను
పాటపాడు భ్రమరములా
నవకవితా మధురగీతి నా మది పాడిన దెవరో!

మందారం పూచింది — మదిలో — నా మదిలో
సిందూరం విరిసింది — హృదిలో - నా హృదిలో!

నవరంగులు వెల్లివిరియ
నాట్యమాడు నా కన్నుల
భువన ముగ్ధమోహనమా పూర్ణ తేజ మెవరిదో!

మందారం పూచింది - మదిలో - నా మదిలో
సిందూరం విరిసింది - హృదిలో - నా హృదిలో

పూలపడవపై నేనొక
పూర్ణపురుష నావికునిగ
బంగరు సీమలకు నేను పయనమౌట దోచినదీ!

## అందెల రవళులు

అందెల రవళులు ఘల్లని మ్రోయగ
నాడెదరా నే గోపాలా
తీయని వలపుల నావజాలరా
తీర్పగ రారా! నా కోరికను! ...అందెల

మల్లెలు బూసిన యీ మధుమాసము
ఉల్లము నీకై తల్లడిల్లినది!
వెన్నెలలో నిదె కిన్నెర మీటుచు
సన్నగ పాడుచు నాగుచు నుంటిని ...అందెల

దూరముగా నెదొ కోకిల గానము
తోరముగా సెలయేటి గలగలలు
నామది లేచెను విరహ తరంగము
నాట్యమాడెదను నవ భంగిమములు! ...అందెల

వర్ష ఋతువు నవ వారిబిందువులు
వడివడి ధరణిని వ్రాలునట్లుగా
నాయడుగులు వడి సవ్వడి చేయగ
నాట్యమాడెదను గావగరావా! ...అందె

పూచిన తీవగ - విరిసిన కలువగ
వేచియుంటిగద మధువులు తొణుకుచు
నీ హృదిలో నను నింపివేయరా!
నీకై నేనిదె చేజాచితిరా! ...అందెల

# నా మనసే

నా మనసే ఒక ఆలయం!
నా హృదయమే ఒక ఆసనం!

నా మది విరిసే నవ్యగీతములు
నా స్వామికి నిత్యార్చనలు ...నా మనసే

ఈ కన్నీళ్ళే అర్ఘ్యపాద్యములు
ఈ నిట్టూర్పులు వింజామరలు
మధుర భావ శృంగార నర్తనలు
మరుగులేని ధూపము దీపములు ...నా మనసే

అరమరలేని అంద చందములు
హారతిగా నే నర్పించితిని
తీయని పలుకుల తీర్చిన గానము
దివ్య నివేదన తర్పణ జేసితి ...నా మనసే

ఆత్మను గొనుమని యలరి పిలుచుచే
ఆత్మ ప్రదక్షిణ మనుకొను చుంటిని
విశ్వమంత తన్నలరి జూచుచే
విజయ శంఖ మానంద మంగళము ...నా మనసే

నా మనసే ఒక ఆలయం!
నా హృదయమే ఒక ఆసనం!
నా మది విరిసే నవ్యగీతములు
నా స్వామికి నిత్యార్చనలు ...నా మనసే

# ందరమగు నా హృదిలో

సుందరమగు నా హృదిలో
చూడు స్వామి! ముదులు వేతు!
ఎటు బోయెదో జూచెద నిక
నెట్టుల పాఱి బోదువో ...సుందరమగు

హృదయ మందిరమున నిన్ను
సదయ భక్తి బంధింతును
నీ మృదుపద రవళి నేను
నిరతము నిక విందునులే ...సుందరమగు

భక్తిపాశ బంధనముల
బందీగను జేతును నిను
దివ్య మురళి స్వరముల నిక
దీప్తిమీర విందునులే ...సుందరమగు

మంజుల మంగళ గీతము
మఱి నే నిక బాడుదులే
వరపళమై హారతినై
కఱిగి తరిగి బోదునులే ...సుందరమగు

నా మనసున నున్న నీలో
నా వెలుగును గలుపుదులే
నీ యఖండ జ్యోతియందు
నేను గలిసి బోదునులే ...సుందరమగు

# నా గీతికి రాగం

నా గీతికి రాగము నీవేరా!
నా పాటకు తాళము నీవేరా!
అల్లన మ్రోగే అందెల రవళికి
అమర నాదము నీవేరా! ...నా గీతికి

మధుర పదములతో మంజుల భావము
మదిలో విరిసెను నవ గీతికతో!
రాగము నీవై - నాతో జతగా
రసములు తొణకగ నాట్యము సేయగ ...నా గీతికి

మురళి నాదముగ మోహనస్వనముల
పరవశమయ్యెద పాట పాడుచును
నీపదములపై నిలిపెద నామది
నీలో నేనిక లీనమయ్యెదను! ...నా గీతికి

దివ్య దర్శనపు దీప్తిని నిమ్మా
దిశల వెదకి నే నలసిపోతినిర
ఆడజాలనిక పాడజాలనుర
ఆర్తురాలినిదె నాదు గానముగా! ...నా గీతికి

నా గీతికి రాగము నీవేరా
నా పాటకు తాళము నీవేరా
అల్లన మ్రోగే అందెల రవళికి
అమర నాదమూ నీవేరా! ...నా గీతికి

# గలగల పారే వాగువలే

గలగల పారే వాగువలే
పలికే పిట్టల పలుకువలే
మనసున లేచిన మధుర తరంగము
వినయ గీతముగ వెలసినదీ! ...గలగల

బంగరు రంగుల కిరణములా — నా
భావగీతమూ తొణికినదీ
నీ గుణ నామము నిన్ను స్మరించెడి
నిత్య సాధనగ తోచినదీ! ...గలగల

వెన్నెల పఱచిన యిసుక తిన్నవలె
ఎన్నో పదములు తోచినవీ
ప్రతి పదమును నాకపురూపమునై
ప్రతిరూపము నీ వనిపించినదీ! ...గలగల


ఏ గీతము నే వినిన పాడినను
నీగీతము వలె నాకనిపించును
మధురమైన యీ వినయగీతమును
మాటిమాటికీ మననము జేయుదు! ...గలగల

గలగలపారే వాగువలే
పలికే పిట్టల పలుకువలే
మనసున లేచిన మధురతరంగము
వినయ గీతముగ వెలసినదీ! ...గలగల

# ఈ వసంత జ్యోత్స్న

ఈ వసంత జ్యోత్స్నా యామినిలో
ఈ సుగంధ మలయ వీచికలో!
నా హృదయం - తరంగాలుగా లేచిపడుతోంది
నా మనసే - సుడులు సుడులుగా త్రుళ్ళి పడుతోంది!
తీయని రాగం హృదిలో లేచి
తీగెలు మీటింది!
సన్నని సెలయేరుల ధారలవలె
సవ్వడి జేసింది!
ఈ వసంత జ్యోత్స్నా యామినిలో
ఈ సుగంధ మలయవీచికలో!
చివురుల మెత్తని పచ్చని కాంతులు
చెలగెను నా మదిలో
పూవుల తావులు వెన్నెల నిగ్గులు
పులకలు వేసినవి!
ఈ వసంత జ్యోత్స్నా యామినిలో
ఈ సుగంధమలయ వీచికలో!
ఈ మధుమాసపు శుభసమయంలో
నీ స్మృతి మది విరిసింది!
ఈ వసంత విలాస సుందరము
ఈవై మది తోచింది!
నీరూపము అనంతవీధిలో నిలిచినట్లు తోచింది!
ఈవసంత జ్యోత్స్నా యామినిలో
ఈసుగంధ మలయ వీచికలో ... ...

+CC No. 12884
784
DUR
రు. 4.00



---

ప్రతులకు :

**పి. దుర్గారావు, యం.ఓ.యల్.,**

చెరుకుపల్లి పోస్టు,

[వయా] నక్రేకల్,

నల్లగొండజిల్లా, నల్లగొండ తాలూకా.